

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 125 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 11 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

## ఆ భూములు తెలంగాణ ప్రభుత్వానికి
# బదలాయించాలి




- రాజ్‌నాథ్‌సింగ్‌కు రేవంత్ వినతి
- గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలి
- మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ' నిర్మాణాన్ని
- జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుంది
- గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తాం

**ఢిల్లీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన భేటీ అయ్యారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలిపారు.

**చాకలి ఐలమ్మకు రేవంత్ నివాళి**

అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ - మిగతా3లో



## మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం

- పొరుగు దేశాల్లో పరిస్థితి చూడండి
- కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి
- ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా..
- దేశాన్ని వీడి భారత్‌లో తలదాచుకుంటున్నారు.
- ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు

## మరో మూడు రోజులు
# వానలే వానలు

- హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం
- తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం
- హైదరాబాద్‌లో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి కొన్ని చోట్ల కుండపోత వర్షం
- సెప్టెంబర్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు కావడంతో పాటు.. వర్షపాతం కూడా ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు

**హైదరాబాద్**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో ఈ రోజు అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని - మిగతా3లో



## జేఈఈ అడ్వాన్స్‌డ్ లేకుండానే.. ఐఐటీలో అడ్మిషన్!

- ప్రతి విద్యార్థి ఐఐటీలో అడ్మిషన్ పొందడం కోసం ప్రయత్నాలు
- జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ లేకుండానే ఐదుగురికి విద్యార్థులకు కాన్పూర్ ఐఐటీలో ప్రవేశం లభించినట్టు ఇండియా టుడే వెల్లడి
- ఎంపికైన విద్యార్థులలో ఇద్దరు ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరంకు చెందినవారు.



## పోటీ పరీక్షల విషయంలో గత ప్రభుత్వ వైఖరినే
# కాంగ్రెస్ కొనసాగిస్తోంది

- రాష్ట్ర ప్రభుత్వం వైఖరి లక్షలాది మంది విద్యార్థుల పాలిట శాపంగా మారింది
- టీజీపీఎస్సీ వ్యవస్థలో ఉన్న లోపాలు బయటకు వచ్చాయి
- నోటిఫికేషన్ విడుదల నుంచి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం వరకు టీజీపీఎస్సీ చాలా లోపాలతో కూడిన విధానాలను అవలంబించింది
- తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్**

గ్రూప్ - 1 పరీక్ష పత్రాలు రీవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి లక్షలాది మంది విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. టీజీపీఎస్సీ వ్యవస్థలో ఉన్న లోపాలు బయటకు వచ్చాయని చెప్పారు. నోటిఫికేషన్ విడుదల నుంచి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం వరకు టీజీపీఎస్సీ చాలా లోపాలతో - మిగతా3లో




## దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే
- ఈక్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది
- బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే

## దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం...
# పేదలకు అందిస్తాం

- పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారు
- రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడం
- చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయి
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుంది



**నల్గొండ**

కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు - మిగతా3లో



## ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు

- సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు.
- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.
- మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా

## దిగొస్తున్న
# అమెరికా

- రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి, వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రభుత్వం భారతదేశంతో చర్చలు
- చైనాకు భారతదేశాన్ని కోల్పోయానని కామెంట్ చేసిన కొన్ని రోజులకే భారత్ తో ట్రేడ్ డీల్ కోసం చూస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ సోషల్ లో ఒక పోస్ట్
- "చాలా మంచి స్నేహితుడు అయిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో త్వరలో మాట్లాడటానికి ఎదురు చూస్తున్నాను
- ఈ చర్చలు రెండు దేశాలు కోరుకున్న ఫలితాన్ని ఇస్తాయనే నమ్మకం ఉందన్నారు.



**న్యూఢిల్లీ**

భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలుచేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి, వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రభుత్వం - మిగతా3లో



## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. భారత్-రష్యా 'ఎక్సర్‌సైజ్ జాపడ్'

- 16 వరకు భారత్-రష్యా బలగాలు ఆపరేషన్ జాపడ్ పేరిట సంయుక్తంగా సైనిక విన్యాసాలు
- సంప్రదాయ యుద్ధరీతులు, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సరికొత్త వ్యూహాలను మార్పిడి చేసుకుంటాయని భారత రక్షణశాఖ వెల్లడి

# జేఈఈ అడ్వాన్స్‌డ్ లేకుండానే.. ఐఐటీలో అడ్మిషన్!



ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడుతుంటారు. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీలో సీటు సంపాదించాలని విద్యార్థులు కోరుకుంటారు. ఇంజనీరింగ్ చేయాలనుకునే దాదాపు ప్రతి విద్యార్థి ఐఐటీలో అడ్మిషన్ పొందడం కోసం ప్రయత్నాలు చేస్తుంటారు. ఐఐటీలో సీటు రావాలంటే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ మార్కులు సాధించాల్సి ఉంటుంది. అయితే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ పరీక్షలు రాయకుండానే ఐదుగురు విద్యార్థులు ఐఐటీ అడ్మిషన్ సాధించారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ లేకుండానే ఐదుగురికి విద్యార్థులకు కాన్పూర్ ఐఐటీలో ప్రవేశం లభించినట్లు ఇండియా టుడే వెల్లడించింది. బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (బీఎస్), బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బీటెక్)లో ఈ ఐదుగురు సీట్లు దక్కించుకున్నారని తెలిపింది. ఒలింపియాడ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా వీరిని 2025- 26 సెషన్‌కి ఎంపిక చేసినట్టు పేర్కొంది. ఐదుగురు విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్‌లో సీఎస్ఈ ఎంచుకున్నారు. వీరికి సంబంధించిన వ్యక్తిగత వివరాలను కాన్పూర్ ఐఐటీ వెల్లడి చేయలేదు. ఎంపికైన విద్యార్థులలో ఇద్దరు ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరంకు చెందినవారు. మిగతా ముగ్గురు విద్యార్థులు ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరం నుంచి వచ్చారు. ఒలింపియాడ్‌లో సాధించిన విజయాలు, శిక్షణా శిబిరాలకు హాజరు వంటి అంశాలతో పాటు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సమాన స్థాయి ప్రమాణాలతో వీరిని పరీక్షించారు. ప్రవేశ నిబంధనలకు అనుగుణంగానే వీరికి సీట్లు కేటాయించారు.

**రెగ్యులర్ విద్యార్థుల్లానే..**

ఒలింపియాడ్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు నేరుగా రెగ్యులర్ కోర్సులో చేరతారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులతో కలిసి చదువుతారని అధికారులు వెల్లడించారు. వీరికి ప్రత్యేకంగా విద్యా సహాయం చేయడం అంటూ ఏమీ ఉండదని స్పష్టం చేశారు. అయితే ఒలింపియాడ్ ఎంట్రన్స్.. ఎంపిక చేసిన కొన్ని కోర్సులకు మాత్రమే పరిమితమని తెలిపారు.

**ఒలింపియాడ్ ఎంట్రన్స్ ఈ 5 కోర్సులకు మాత్రమే.**

1. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్
2. మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్
3. ఎకనామిక్ సైన్సెస్
4. బయోలాజికల్ సైన్సెస్ అండ్ బయో ఇంజనీరింగ్
5. కెమిస్ట్రీ

**ఎంపిక ఇలా?**

ఒలింపియాడ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను రాత పరీక్షకు ఎంపిక చేస్తుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ సిలబస్ ప్రకారమే వీరికి రాత పరీక్ష పెడతారు. వీటి ఫలితాలు ఆధారంగా కేంద్ర అడ్మిషన్ల కమిటీ ప్రవేశానికి ఎంపిక చేస్తుంది. మొత్తం ఈ ప్రక్రియ అంతా జేఈఈ అడ్వాన్స్‌డ్స్‌లో అర్హత సాధించిన వారికి సరి సమానంగా ఉంటుందని కాన్పూర్ ఐఐటీ తెలిపింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ విజేతలతో సమానమైన ప్రతిభ ఉన్న ఒలింపియాడ్ విజేతలకు ఐఐటీలో ప్రవేశానికి ప్రత్యామ్నాయ మార్గంగా దీన్ని చెప్పుకోవచ్చు. కాబట్టి తల్లిదండ్రులు ఇక నుంచి ఒలింపియాడ్స్‌పైనా ఫోకస్ చేయాల్సి ఉంటుంది.

**సీఎస్ఈవైపే మొగ్గు**

2025 జాయింట్ ఇంప్లిమెంటేషన్ కమిటీ (జేఐసీ) నివేదిక ప్రకారం 27,285 మంది అభ్యర్థులు తమ ప్రాధాన్యత జాబితాలో ఐఐటి కాన్పూర్‌లో సీఎస్ఈని ఎంచుకున్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 23,254 ప్రాధాన్యతలతో రెండవ స్థానంలో ఉంది. మెకానికల్ ఇంజనీరింగ్ (20,261), సివిల్ ఇంజనీరింగ్ (15,846), కెమికల్ ఇంజనీరింగ్ విత్ పవర్ అండ్ ఆటోమేషన్ (15,758) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

# భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత




**న్యూఢిల్లీ :** పొరుగు దేశం నేపాల్‌లో నెలకొన్న తీవ్ర రాజకీయ సంక్షోభం ప్రభావం భారత్‌పై పడింది. అవినీతి, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యువత చేపట్టిన హింసాత్మక నిరసనలతో ఆ దేశం అట్టుడుకుతోంది. ప్రజాందోళనల ధాటికి ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారత్ తన సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది.నేపాల్‌లో అశాంతి పెరిగిపోవడంతో ఆ ప్రభావం మన దేశంపై పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. సుమారు 1,751 కిలోమీటర్ల పొడవైన భారత్–నేపాల్ సరిహద్దు వెంబడి హై అలర్ట్ ప్రకటించింది. సరిహద్దు భద్రతా దళమైన సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)తో పాటు ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల పోలీసులు గస్తీని ముమ్మరం చేశారు. "నేపాల్‌లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరిహద్దులో అప్రమత్తత ప్రకటించాం. ఎస్ఎస్‌బీ బృందాలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి" అని ఓ ఉన్నతాధికారి ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు.భద్రతా చర్యల్లో భాగంగా సరిహద్దుల్లో రాకపోకలపై కఠిన ఆంక్షలు విధించారు. ఉత్తర ప్రదేశ్‌లోని గౌరీఫాంటా సరిహద్దు వద్ద నేపాల్ పౌరులను భారత్‌లోకి అనుమతించడం లేదు. అదేవిధంగా, నేపాల్ కూడా భారత పౌరులను తమ దేశంలోకి రానివ్వడం లేదు. అయితే, తమ తమ దేశాలకు తిరిగి వెళ్లే పౌరులకు మాత్రం మినహాయింపు ఇస్తున్నారు. ఈ ఆంక్షల వల్ల పశ్చిమ బెంగాల్‌లోని పానీటంకీ వంటి ప్రాంతాల్లో వందలాది సరుకు రవాణా ట్రక్కులు నిలిచిపోయి వాణిజ్యం స్తంభించింది. భారత విదేశాంగ శాఖ మంగళవారం ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. నేపాల్‌లో ఉన్న భారత పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.

**నేపాల్‌లో అసలేం జరిగింది?**

నిరుద్యోగం, రాజకీయ అస్థిరత, అవినీతి వంటి సమస్యలతో విసిగిపోయిన నేపాల్ యువత, ప్రభుత్వం సోషల్ మీడియాపై నిషేధం విధించడంతో ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చింది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారి, జరిగిన ఘర్షణల్లో 19 మంది పౌరులు, ముగ్గురు పోలీసులు మరణించారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. ప్రధాని ఓలీ రాజీనామా చేసినప్పటికీ శాంతించకపోవడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బుధవారం సైన్యం రంగంలోకి దిగి దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. దీంతో ఖాట్మండు సహా ప్రధాన నగరాలన్నీ నిర్మానుష్యంగా మారాయి.

## ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు..



**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ట్రంప్ టారిఫ్‌ల వేళ.. భారత్-రష్యా 'ఎక్సర్‌సైజ్ జాపడ్'



ఇంటర్నెట్‌డెస్క్: తాను బెదిరించినా పట్టించుకోకుండా రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే కానీ, భారత్ మాత్రం రష్యాతో ఉన్న తన చిరకాల స్నేహాన్ని కొనసాగిస్తోంది. ఈ తరుణంలో రెండు దేశాలు 'ఎక్సర్‌సైజ్ జాపడ్'ను నిర్వహిస్తున్నాయి. ఈ రోజు (సెప్టెంబర్ 10) నుంచి 16 వరకు భారత్–రష్యా బలగాలు ఆపరేషన్ జాపడ్ పేరిట సంయుక్తంగా సైనిక విన్యాసాల్లో పాల్గొంటాయి. సంప్రదాయ యుద్ధరీతులు, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సరికొత్త వ్యూహాలను మార్పిడి చేసుకుంటాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. ఇందుకోసం భారత సైన్యానికి చెందిన 65 మందితో కూడిన బృందం మంగళవారం రష్యాకు వెళ్లింది. నిజ్నీ నగరంలోని ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతాయని తెలిపింది. వీటివల్ల ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలు బలోపేతం అవుతాయని, స్నేహబంధం మరింత పటిష్టంగా మారుతుందని పేర్కొంది. పరస్పర సహకారం, విశ్వాసం మెరుగుపడుతుందని వెల్లడించింది. ఇప్పటికే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపై అసహనంగా ఉన్న ట్రంప్.. తన సహాయకుడు పీటర్ నవారోతో భారత్ గురించి ఇష్టారీతిగా మాట్లాడిస్తున్నారు. నవారో వ్యాఖ్యలను ఇప్పటికే ఖండించిన భారత్.. తన ప్రయోజనాలను కాపాడుకునే దిశగానే అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఎస్‌సీఓ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ సమావేశమయ్యారు. ఇద్దరూ కలిసి కారులో ప్రయాణించి, తమ ఆలోచనలను పంచుకున్నారు. వీరిద్దరు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి ఒకే వేదికపై కనిపించారు. ఇది ట్రంప్ అక్కసుకు కారణమైంది. దాంతో ఐరోపా దేశాలు కూడా భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని సూచించారు. మిత్రదేశాలను కట్టడి చేసి.. రష్యాపై ఒత్తిడి తెస్తేనే ఉక్రెయిన్‌లో త్వరగా శాంతి నెలకొంటుందని ఒక అసంబద్ధ ప్రచారానికి తెరతీసిన ట్రంప్.. ఇప్పుడు ఐరోపాను కూడా తోడు తెచ్చుకుంటున్నారు. ఈ ఒత్తిడికి తలొగ్గని భారత్.. రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. అందుకు తాజా పరిణామం ఓ నిదర్శనం.

## సంజయ్ ఆస్తి కోసం కోర్టుకు పిల్లలు

**ముంబై :** దివంగత పారిశ్రామికవేత్త సంజయ్ కపూర్ కి చెందిన సుమారు రూ.30,000 కోట్ల ఆస్తి వివాదం తీవ్రరూపం దాల్చింది. తన ఆస్తి మొత్తం భార్య ప్రియా కపూర్‌కే చెందేలా సంజయ్ కపూర్ రాశారంటూ బయటపడిన వీలునామాను ఆయన మొదటి భార్య, నటి కరిష్మా కపూర్ పిల్లలు కోర్టులో సవాలు చేశారు. ఆ వీలునామా నకిలీదని, దానిని సృష్టించారని వారు ఆరోపించారు. ఈ మేరకు తమ తల్లి ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.సంజయ్ కపూర్ ఆస్తిలో తమకు ఐదో వంతు చొప్పున వాటా ఇప్పించాలని కుమార్తె సమైరా, మైనర్ అయిన కుమారుడు కియాన్ కోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిల్లల తరఫున న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ వాదనలు వినిపిస్తూ, "సంజయ్ కపూర్ మరణించిన ఏడు వారాల వరకు ఎలాంటి వీలునామా లేదని ప్రియా కపూర్ చెప్పారు. కానీ జూలై 30న జరిగిన కుటుంబ సమావేశంలో ఉన్నట్టుండి ఓ వీలునామాను బయటపెట్టారు. రిజిస్టర్ కూడా కాని ఈ వీలునామా నకిలీది" అని ఆరోపించారు.ఈ ఆరోపణలను ప్రియా కపూర్ తరఫు న్యాయవాది రాజీవ్ నాయర్ తీవ్రంగా ఖండించారు. "ఈ దావాకు విచారణ అర్హతే లేదు. ప్రియా కపూర్ చట్టబద్ధమైన భార్య. విడాకుల కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లిన వారికి ఇప్పుడు ప్రేమ, అభిమానం గుర్తుకొచ్చాయా? భర్త చనిపోయి బాధలో ఉన్న వితంతువుపై ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదు" అని ఆయన వాదించారు. అంతేకాకుండా, ఆర్కే ఫ్యామిలీ ట్రస్ట్ కింద పిల్లలకు ఇప్పటికే రూ.1,900 కోట్ల విలువైన ఆస్తులు అందాయని కోర్టుకు తెలిపారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, వీలునామా కాపీని పిల్లలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. ప్రియా కపూర్‌కు నోటీసులు జారీ చేస్తూ, రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సంజయ్ కపూర్ మరణించిన జూన్ 12 నాటికి ఆయన పేరు మీద ఉన్న చర, స్థిరాస్తుల పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది.గత జూన్ 12న ఇంగ్లండ్‌లో పోలో ఆడుతుండగా సంజయ్ కపూర్ కుప్పకూలి మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణానంతరం మొదలైన ఈ ఆస్తి వివాదం ఇప్పుడు కోర్టుకు చేరడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం



**ఇంటర్నెట్ డెస్క్:** నేపాల్‌లో యువత నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో అక్కడ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా.. దేశాన్ని వీడి భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈ పరిణామాల నడుమ ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను ఉటంకిస్తూ.. మన రాజ్యాంగం పట్ల గర్వపడుతున్నట్లు పేర్కొంది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్. చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. ఈక్రమంలోనే రాజ్యాంగాన్ని ప్రస్తావించిన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్.. ప్రజాప్రాముఖ్యం కలిగిన లేదా ప్రజలను ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై సుప్రీం కోర్టు సలహా కోరే హక్కు రాష్ట్రపతికి ఉందన్నారు. "మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం. పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్‌లో పరిస్థితి గమనించండి" అని వ్యాఖ్యానించారు. "అవును.. బంగ్లాదేశ్‌లోనూ" అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందించారు. బిల్లులను నెల రోజులకు పైగా రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆమోదించిన అన్ని బిల్లుల్లో 90 శాతం బిల్లులకు గవర్నర్ నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా కేవలం 20 బిల్లులు మాత్రమే రిజర్వ్‌లో ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు

## దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ




**ఇంటర్నెట్‌డెస్క్:** బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది. అందులోభాగంగా బుధవారం రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో సమావేశం జరపనుంది. ఈ సమావేశంలో ఎస్ఐఆర్‌పై సీనియర్ అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఈ విధానం అమలు విషయాలను ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి పంచుకోనున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఈవోలతో ఇది మూడో సమావేశం. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి.

అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. ఇలాంటి సర్వేను 20ఏళ్ల క్రితం చివరిసారిగా చేశారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛందసంస్థ సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. అక్కడ ఈసీ చర్యను ధర్మాసనం సమర్థించింది. రాజ్యాంగం ప్రకారమే ఇది జరుగుతుందని పేర్కొంది.

సూర్య



# దిగొస్తున్న అమెరికా

-మొదటిపేజీ తరువాయి

భారతదేశంతో చర్చలు కొనసాగిస్తోందని తెలిపారు. చైనాకు భారతదేశాన్ని కోల్పోయానని కామెంట్ చేసిన కొన్ని రోజులకే భారత్ తో ట్రేడ్ డీల్ కోసం చూస్తున్నట్లు ట్రంప్ ప్రకటన చేశారు. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ సోషల్ లో ఒక పోస్ట్ చేశారు. "చాలా మంచి స్నేహితుడు అయిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో త్వరలో మాట్లాడటానికి ఎదురు చూస్తున్నాను. ఈ చర్చలు రెండు దేశాలు కోరుకున్న ఫలితాన్ని ఇస్తాయనే నమ్మకం ఉందన్నారు. "భారతదేశం, అమెరికా దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి చర్చలు కొనసాగుతాయని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపు లభిస్తుంది" అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ లు చైనాలోని టియాంజిన్ లోని షాంఘై సమ్మిట్ లో ఇటీవల సమావేశం అయ్యారు. భారతదేశం, రష్యా దేశాలను చైనాకు కోల్పోతున్నామని ట్రంప్ ఆ సమయంలో అన్నారు. చైనాలో జరిగిన సమ్మిట్ లో ముగ్గురు నేతలు కలిసి దిగిన ఫోటోను కూడా ట్రంప్ షేర్ చేశారు.అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ, భారత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. ఇదే సమయంలో జీఎస్టీ స్లాబ్స్ సైతం తగ్గిస్తున్నట్లు ప్రకటించడం అమెరికా బిగ్ షాకిచ్చినట్లు అయింది. దాంతో ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నారు. ప్రధాని మోదీని "గొప్ప ప్రధాన మంత్రి" అని సంబోధించారు. తాము ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ ట్రంప్ మనోభావాలను గౌరవిస్తున్నాం. ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. గత వారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా వస్తువులపై సున్నా శాతం సుంకాలు తగ్గించడానికి భారతదేశం ప్రతిపాదించిందని అన్నారు. అయితే, ఈ ప్రతిపాదన ఆలస్యమైందని, ఈ చర్యను చాలా సంవత్సరాల క్రితమే తీసుకోవాల్సిందన్నారు. భారతదేశ వాణిజ్య విధానాలను, రష్యాతో ఇంధన సంబంధాలను ట్రంప్ పలుమార్లు విమర్శించారు.నెలల తరబడి భారత్ మీద విషం చిమ్ముతున్న అమెరికా అధ్యక్షుడు భారత్ తో చర్చలకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. భారత్, అమెరికా ప్రతినిధులు చర్చించి వాణిజ్య ఒప్పందం చేసుకుంటారని శుభవార్త చెప్పారు. అయితే రష్యా నుంచి ముడి చమురును భారత్ కొనసాగించడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదు. అందుకే 25 శాతం అదనపు సుంకాలు భారత్ మీద విధించడం తెలిసిందే. భారత ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ ఇటీవల మాట్లాడుతూ.. ఈ సుంకాలు ఈ ఏడాది భారతదేశ జిడిపిలో 0.5 శాతం తగ్గించవచ్చని అన్నారు. యుఎస్ సెన్సెస్ బ్యూరో డేటా ప్రకారం, 2024 లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్యం విలువ 129 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో వాషింగ్టన్ 45.8 బిలియన్ డాలర్ల లోటును నమోదు చేసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధిస్తానని ఏప్రిల్ నెలలో ప్రకటించారు. మొదట టారిఫ్ ప్రకటించి తరువాత దాని మీద వెనక్కి తగ్గాడు. మూడు నెలలు విరామం ఇస్తున్నానని, అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకోవాలని పలు దేశాలకు సూచించారు. ఈ క్రమంలో ఆగస్టు 1 నుంచి భారత్ మీద పలు రంగాలపై 25 శాతం సుంకాలు విధించారు ట్రంప్. రష్యాతో ముడి చమురు కొనుగోలు ఆపని కారణంగా అదనంగా ఆగస్టు 27 నుంచి 25 శాతం టారిఫ్ విధించడంతో భారత్ మీద మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరడంతో పలు రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# కంటిలో నలుసులా రాజగోపాలరెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై కొంత కాలంగాధిక్కార స్వరం వినిపిస్తున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తనకు మంత్రి పదవి విషయంలో దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడంలేదన్న అభిప్రాయంతో ఉన్నారట ఈ హస్తం సీనియర్ నేత. దాంతో స్వరం పెంచుతున్నట్టు తెలుస్తోంది. ఆలస్యం అయినా ఫర్వాలేదు మంత్రి పదవి వస్తుందివేచి చూసే ఓపిక నాకుందని ఓవైపు అంటూనే సమయం, సందర్భం వచ్చినప్పుడు ఏ మాత్రం వదలకుండా రాష్ట్ర నాయకత్వంపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారాయన. ఈ క్రమంలోనే. తాజాగా రీజినల్ రింగ్ రోడ్డు భూ బాధితులతో సమావేశమైన రాజగోపాల్ రెడ్డి? ఆ సమావేశంలో చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. తన ధిక్కారాన్ని మరో రూపంలోకి మార్చి పోరుబాట ఎంచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. అధికార పార్టీలో ఉండి కూడాప్రభుత్వం మీద పోరాటం కోసం రూట్ మార్చి టాప్ గేర్ వేశారా అనే చర్చ జరుగుతోంది కాంగ్రెస్ పార్టీలో. ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగం భూ బాధితుల కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడబోనంటూ గతంలో తన రాజీనామా ఎపిసోడ్‌ని గుర్తు చేస్తున్నారాయన. వ్యక్తిగతంగా నాకు అన్యాయం జరిగినా ఫర్వాలేదుగానీ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు జరిగితే మాత్రం ఊరుకోను, ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోను, రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్



మార్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే.తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగే తాజా అలైన్‌మెంట్‌ను మునుగోడు ఎమ్మెల్యేగా ఎట్టి పరిస్థితుల్లో తాను ఒప్పుకునేది లేదని తేల్చిచెప్తున్నారు రాజగోపాల్‌రెడ్డి. అసలు మొత్తం దక్షిణభాగం అలైన్ మెంట్‌ని మార్చాల్సిందేనన్నది ఆయన లేటెస్ట్ డిమాండ్. అసలు ఎవరిని అడిగి దాన్ని ఆమోదించారని ప్రశ్నిస్తున్నారాయన. స్థానిక రైతుల అభిప్రాయం తీసుకొలేదని, కనీసం దక్షిణ భాగం ఎమ్మెల్యేలతోనైనా ప్రభుత్వ పెద్దలు మాట్లాడారా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు రాజగోపాల్‌రెడ్డి. వ్యవస్థను స్తంభింపజేస్తేనే అలైన్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దిగి వస్తుందని, రైతులకు న్యాయం జరుగుతుందని అనడం ద్వారా తన రూట్ ఏంటో చెప్పకనే చెబుతున్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన వ్యాఖ్యలు భూ బాధితుల్లో ఉత్సాహం నింపుతుండగాహస్తం పార్టీలో మాత్రం కొత్త పంచాయితీకి తెర లేస్తోందన్న అభిప్రాయం బలపడుతోంది. అధికార పార్టీలో ఉండికూడా రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా, భూ బాధితులకు మద్దతుగా రాజగోపాల్ రెడ్డి అండగా నిలబడటం ఒక ఎత్తైతే ఆయన తీసుకున్న స్టాండ్ ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది రాజకీయవర్గాల్లో.ఇది ఒక్క మునుగోడు నియోజకవర్గంతోనే ఆగిపోదని అంటున్నారు అనేక చోట్ల అలైన్ మెంట్ లు మార్చాలని, పరిహారం పెంచాలనే డిమాండ్స్ ఉన్న క్రమంలో తాజాగా రాజగోపాల్ రెడ్డి దూకుడు ఇటు సొంత పార్టీకి ఇరకాటం కావడంతో పాటు అటు ప్రతిపక్షానికి అస్త్రం అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది కాంగ్రెస్ వర్గాల్లో. పైగా? ట్రిబులార్ భూ బాధితుల ప్రభుత్వాన్ని స్తంభింపచేయడానికి సిద్ధంగా ఉండాలి, ఎప్పుడు పిలుపునిచ్చినా వేల సంఖ్యలో తరలిరావాలంటూ ఆయన చేసిన కామెంట్స్ మరింత కాకరేపుతున్నాయి. భూ బాధితులతో రాజగోపాల్ రెడ్డి వరసగా మీటింగ్స్ పెడుతుండటంతో రాజు కంటే మొండోడు బలవంతుడన్న సామెతను గుర్తు చేసుకుంటున్నారు జిల్లా వాసులు. ఈ పరిస్థితుల్లో మునుగోడు ఎమ్మెల్యేని కాంగ్రెస్ పెద్దలు ఎలా డీల్ చేస్తారోనన్నది ఆసక్తికరంగా మారింది.

# హరీష్‌కు రాజకీయ మైలేజ్

మెదక్ : పడ్డవాడు ఎప్పుడూ చెడ్డవాడు కాదు.. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి.. ఆ విషయం మరోసారి నిరూపితమైంది. బీఆర్ఎస్ కు నడిపించేది కేసీఆర్.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తండ్రిని, సోదరుడిని ఏమీ అనలేక మధ్యలో ఏ సంబంధం లేని హరీష్, సంతోష్ లను తన రాజకీయ చట్రంలో బంధించి బలి చేయాలనుకుంది కల్వకుంట్ల కవిత.. కానీ నీళ్లు ఏవో, పాలు ఏవో జనాలకు తెలుసు. అందుకే ఇప్పుడు జనాల్లో , సోషల్ మీడియాలో కవిత పలుచన అయిపోయింది.. హరీష్ రావుపై సానుభూతి పొంగిపొర్లుతోంది.బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు కొత్త దిశలోకి మళ్లుతున్నాయి. ముఖ్యంగా కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఊహించని మలుపు తిప్పాయి. హరీష్ రావుపై ఆమె చేసిన ఆరోపణలు బూమరాంగ్ అయి, ఆయనకే అనుకూలంగా మారిన తీరు గమనించదగ్గది.హరీష్ రావు రాష్ట్రంలోనే కాకుండా, తన నియోజకవర్గంలోనూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే 'ట్రబుల్ షూటర్'గా స్థిరమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. పంట నష్టాలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఏవైనా ఆయన ముందుండి పరిష్కరించే తీరు ప్రజల విశ్వాసాన్ని బలపరిచింది. అలాంటి నాయకుడిపై ఆరోపణలు వచ్చినా ప్రజలు వాటిని నమ్మలేకపోయారు. ఈ నమ్మకం ఇప్పుడు హరీష్‌కు అతి పెద్ద బలంగా మారింది.కవిత చేసిన ఆరోపణలు కొత్తవి కావు. ఇంతకుముందు కూడా ఇలాంటివే వినిపించాయి. అందువల్ల ప్రజల దృష్టిలో ఇవి కొత్త వెలుగులు చూపించలేదు. అసలైన ప్రజా సమస్యలతో సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో చేసిన వ్యాఖ్యలుగా ప్రజలు భావించడం వల్ల, అవి ప్రభావం చూపలేదు.ప్రజలు హరీష్ రావుకు సానుభూతి చూపడం వలన కవితకే నష్టం కలిగింది. "హరీష్ రావును ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?" అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఫలితంగా కవితపై నమ్మకం తగ్గిపోగా, ఆమె రాజకీయంగా రక్షణాత్మక స్థితిలోకి వెళ్లిపోయారు.కవిత వ్యాఖ్యల తర్వాత హరీష్ రావు మరింత ప్రజా మద్దతు పొందారు. ఆయన పట్ల ఇప్పటికే ఉన్న సానుకూల దృక్పథం మరింత బలపడింది. రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్టుగా, ఈ సానుభూతి భవిష్యత్తులో ఆయనకు మరింత రాజకీయ బలం చేకూర్చే అవకాశం ఉంది.కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రతికూల ఫలితాన్నే ఇచ్చాయి. హరీష్ రావు ఇమేజ్ దెబ్బతినకపోగా, ఆయనకు ప్రజల్లో మరింత ఆదరణ, సానుభూతి పెరిగింది. ఈ పరిణామం బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలను స్పష్టంగా బయటపెట్టడమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

**హరీష్ పొలిటికల్ శిఖరం**

మెదక్ : హైదరాబాదులో, హైదరాబాద్ తర్వాత అంతటి పేరు ఉన్న వరంగల్లో టిమ్స్ లు కనిపిస్తున్నాయి. అవి కేవలం భవనాలు మాత్రమే కాదు.. సమస్త తెలంగాణ ఆరోగ్యానికి సంజీవనిలు. కార్పొరేట్ వైద్యం అనేది తెలియని పేదలకు మెండైన భరోసా ఇచ్చే ఆరోగ్య ఆలయాలు. వాస్తవానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఉంటే.. అవి ఇప్పటికే ప్రారంభమయ్యేవి.. తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పించేవి. ప్రభుత్వం మారింది. నాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎంతో గొప్ప ఆశయంతో సంకల్పించిన టిమ్స్ లు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. హరీష్ రావు సిద్దిపేట రూపురేఖలు మార్చారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణకు సరికొత్త దశ దిశ చూపించారు. ఆరోగ్యశాఖను తీసుకున్న తర్వాత అందులో సమూల మార్పులు తీసుకొచ్చారు. ప్రతి జిల్లాలోని ప్రధాన ఆసుపత్రికి సిటీ స్కాన్ వంటి యంత్రాలను సమకూర్చారు. అప్పట్లో సిటి స్కాన్ కోసం వెళ్లాలంటే ఎంజీఎం లేదా హైదరాబాద్ మాత్రమే దిక్కు. ఎక్కడో మారుమూల ఖమ్మం జిల్లాలో కూడా సిటీ స్కాన్ యంత్రాలను అదికూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయించిన ఘనత ముమ్మాటికి హరీష్ రావుది. టీ డయాగ్నస్టిక్స్ ఏర్పాటు హరీష్ రావు మానస పుత్రిక లాంటిది. దానిద్వారా మధుమేహం నుంచి మొదలు పెడితే థైరాయిడ్ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో ఫలితాలు చెబుతున్నారు. తద్వారా రోగులకు సత్వరంగా చికిత్స అంది.. మందులు కూడా లభిస్తున్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం హరీష్ రావు మీద కక్షతో టీ డయాగ్నస్టిక్స్ సేవలలో కూడా నిర్లక్ష్యం వహిస్తోంది. ఇటీవల వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రిలో సిటీ స్కాన్ యంత్రం పనిచేయలేదు. కనీసం దానికి మరమ్మతులు చేయించాలని కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం అత్యంత దారుణమని రోగులు వాపోతున్నారుహరీష్ రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎల్ వో సీ లు విపరీతంగా ఇచ్చేవారు. ప్రభుత్వం మీద భారం పడుతున్నప్పటికీ ఏ ఒక్క ప్రాణం కూడా పోకూడదని తన కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని దీని కోసమే ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో నిమ్స్ ఆస్పత్రిలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పేషంట్లకు పడకలు దొరికేవి. అర్ధరాత్రి ఏ సమయానికి ఫోన్ చేసినా సరే ఆయన సిబ్బంది అందుబాటులో ఉండేవాళ్లు. దగ్గరుండి బెడ్లు ఏర్పాటు చేయించి.. సత్వర చికిత్స అందించేవారు. ముఖ్యంగా కాలేయం ఇతర సంబంధ వ్యాధులతో బాధపడే వారి కోసం నిమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారంటే అది ముమ్మాటికి హరీష్ రావు చొరవనే. ఇక సీఎంఆర్ఎఫ్ విషయంలో అయితే హరీష్ రావు చరిత్ర సృష్టించారు అని చెప్పుకోవాలి. తన సిద్దిపేట నియోజకవర్గ మాత్రమే కాకుండా తెలంగాణలో అన్ని ప్రాంతాల వారికి కొన్ని సందర్భాల్లో తన పరిధి దాటి మరి సహాయం చేసేవారు. అందువల్లే ఆయనను దేవుడు అని కొనియాడుతుంటారు.. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండిలో స్వామి అనే వ్యక్తి కాలేయ సంబంధ వ్యాధితో మంచాన పడ్డాడు. ఆర్థికంగా కుటుంబం కూడా చితికిపోయింది. ఏం చేయాలో తెలియదు.. ఈ క్రమంలో తనకు తెలిసిన వారి ద్వారా ఆయన కార్యాలయాన్ని సంప్రదించారు. హరీష్ రావు వ్యక్తిగత కార్యదర్శి బీసగోని సిద్ధార్థ ఆ పేషంట్ వివరాలు తెలుసుకున్నారు. వెంటనే నిమ్స్ లోకి పంపించారు. దాదాపు అక్కడ 20 రోజుల పాటు అతడు చికిత్స పొందాడు. ఆ తర్వాత కోలుకున్నాడు. ఇప్పుడు స్వామి తన పనులు తాను చేసుకుంటున్నాడు. అంతేకాదు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నాడు. ఇలాంటివి చెప్పుకుంటూ పోతే ఆరోగ్య శాఖ మాజీ మంత్రి ఘనతలు కోకొల్లలు.రాజకీయ స్వార్థం కోసం.. ఇంకా ఇతర లక్ష్యాల కోసం కొంతమంది హరీష్ రావును విమర్శిస్తూ ఉండవచ్చు. పైశాచిక ఆనందం పొందుతూ ఉండవచ్చు. కానీ పార్టీతో సంబంధం లేకుండా.. వ్యక్తులతో సంబంధం లేకుండా హరీష్ రావును అభిమానిస్తారు. తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లిన సిద్దిపేట ప్రజల మాదిరిగానే ఆయనను ఆదరిస్తారు. ఒక నాయకుడు ఈ స్థాయికి వచ్చాడు అంటే కచ్చితంగా అతడు చేసిన మంచి పనులే దీనికి కారణం. ఇలాంటి పనులు హరీష్ రావు చాలా చేశారు. హార్డ్ వర్కింగ్ మినిస్టర్ గా పేరుపొందారు.. ఈ సువిశాల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మంత్రులయ్యారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. కానీ కొందరు మాత్రమే వాటికి వన్నె తీసుకొచ్చారు. అలాంటివారిలో హరీష్ రావు అగ్రస్థానంలో ఉంటారు. హరీష్ రావు ఒక వ్యక్తిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి.. ఒక వ్యవస్థగా తన పరిణామాన్ని అభివృద్ధి చేసుకున్నారు.

## యువ నాయకులు వి.నవీన్ యాదవ్ ను సన్మానించిన గుంట శ్రీశైలం



మంచిర్యాల,సెప్టెంబర్10(సూర్యరేఖ) జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే,యువ నాయకులు వి.నవీన్ యాదవ్,ను కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ యూసుఫ్ గూడలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గుంట శ్రీశైలం మాట్లాడుతూ... ఇటీవల జరిగినటువంటి రెండు వేల పేద కుటుంబాల చిన్నారులకు సామూహిక అన్న ప్రసన్న కార్యక్రమం,పేద మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించినందుకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్,తెలుగు వర్సిటీ,వివిధ రికార్డులు బ్రేక్ చేసిన సందర్భంగా నవీన్ యాదవ్,కు పూల బోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.రానున్న జూబ్లీహిల్స్ మలివిడత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, రాగిడి రాంరెడ్డి,కత్తి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఉగ్ర కలకలం..

## వెలుగులోకి సంచలన విషయాలు

నిజామాబాద్: బోధన్‌లో ఉగ్రవాదుల కదలికలు కలకలం సృష్టించాయి. పట్టణంలో ఉగ్రవాది ఉంటున్నట్లు సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసులు దాడి చేసిన అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఉగ్రవాది పట్టణంలోని అనీసనగర్‌కు చెందిన డ్యానిష్ అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతడి నుంచి ఓ తుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. డ్యానిష్ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సమయంలో కీలక విషయాలు బయటపడ్డాయని పోలీసులు వెల్లడించారు. డ్యానిష్‌కు ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఝార?ండ్‌లోని రాంచిలో బాంబు బ్లాస్టింగ్‌కు కుట్రలు పన్నుతున్నట్లు పేర్కొన్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు బోధన్‌లోని పలు చోట్ల తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. మరింత సమాచారం కోసం అతడిని విచారించాల్సి ఉందని ఢిల్లీ నిఘా వర్గాలు స్పష్టం చేశాయి. అయితే.. బోధన్‌లో డ్యానిష్ ఒక్కడే ఉన్నడా..? డ్యానిష్ ఒక్కడే ఉంటే తనకి చేతికి తుపాకీ ఎలా వచ్చింది...? ఝార?ండ్‌లాగానే.. తెలంగాణలో కూడా ఏమైనా బాంబు బ్లాస్టింగ్ ప్లాన్ చేశాడా..? రాష్ట్రంలో డ్యానిష్ లాంటి ఉగ్రవాదులు ఇంకా ఉన్నారా..? అనే సందేహాలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయి.

## జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలి: కేటీఆర్

హైదరాబాద్: అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. "ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలి" అని కేటీఆర్ అన్నారు.

## మరో మూడు రోజులు వానలే వానలు

హెచ్చరికలు జారీ చేసింది. తీరం వెంబడి గంటకు 40 -60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీయనున్నాయి. ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని, మరింత అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.తూర్పు దిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతుంది. మరోవైపు దక్షిణ ఒడిస్సా సమీపంలోని ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతంలో సగటు సముద్రమట్టం నుండి 4.5 కి.మీ ఎత్తులో చక్రవాక ఆవర్తనం కొనసాగుతుంది. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.రేపు ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక ఈ రోజు, రేపు తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

**హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం**

నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాసింది. అకస్మాత్తుగా భారీ వర్షం మొదలైంది. నగరంలో పలు చోట్ల వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్టలో వర్షం పడుతోంది. గచ్చిబౌలి, కొండాపూర్, షేక్‌పేటలో కుండపోత వర్షం కురిసింది. తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి కొన్ని చోట్ల కుండపోత వర్షం కురిసింది. సెప్టెంబర్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు కావడంతో పాటు.. వర్షపాతం కూడా ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు ఛాన్స్ ఉందని ఐఎండీ వెల్లడించింది. కామారెడ్డి, జనగామ, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీం అసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## గజవాడ నాగరాజును పరామర్శించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..



**రామాయంపేట,సెప్టెంబర్10(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలో మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు తల్లి గజవాడ లింగమ్మ (85) బుధవారం ఉదయం కన్నుమూశారు.ఆమె మృతవార్త తెలిసిన వెంటనే మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రామాయంపేటకు చేరుకున్నారు.గజవాడ నాగరాజును పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు,మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి,చింతల స్వామి,అల్లాడి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌డీఓ తనిఖీ..



**రామాయంపేట,సెప్టెంబర్10(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆర్‌డీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలో యూరియా పంపిణీ పరిస్థితులు,22-ఎ సమాచారం, భూభారతి పనులు,రెవెన్యూ సభల్లో ఫైళ్ల పరిష్కారం, మీ సేవ డాష్‌బోర్డ్ వంటి అంశాలపై సమీక్ష చేపట్టారు. అదే విధంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. తదుపరి సిబ్బందితో మాట్లాడిన ఆర్‌డీఓ సమయపాలన కచ్చితంగా పాటించాలని,దరఖాస్తులు,అభ్యంతరాలపై ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులు లైసెన్స్ సర్వేయర్లతో సమావేశమై రెవెన్యూ సంబంధిత పనులపై మార్గదర్శకాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు మహమ్మద్ గౌస్,గోపి, సిబ్బంది సుష్మ,సౌమ్య,రోజా,సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం...

**రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ కాండెం సుధాకర్, బొమ్మరాజు నర్సింహ్మలు**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ధీర వనిత చిట్యాల ఐలమ్మ ఉద్యమం భావితరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ కాండెం సుధాకర్ బొమ్మరాజు నర్సింహ్మ,లు అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ చౌరస్తాలో సాయి రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్యఅతిధిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ...భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ ముందు భాగాన నిలబడి పోరాడిందన్నారు. ఐలమ్మ ఆనాడు నిజాం నవాబులకు,జమీందార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చి తన కుటుంబాన్ని సైతం పోరుబాటలో నడిపిన ఘనత ఐలమ్మకే దక్కిందన్నారు. ఐలమ్మ చేసిన పోరాటం మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనకు జరిగిన ఉద్యమానికి స్ఫూర్తినిచ్చినట్లు తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు చీమలదారి గండయ్య,ఆకపు మల్లేష్,వల్లూరి బాబురావ్,వల హడకంటి తంకర్,చిల్కూరి రాంద్రంధంర్,బ్రమలదాంరి జగన్,వల్లరి ఎల్లయ్య, వల్లూరి విజతు,తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్10(సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ,భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్,వివిధ శాఖల జిల్లా అధికారులు,వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం పోరాడిందని సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు.తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు.నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని,ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని,ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు రూ.10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు.మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ కృషి..

## మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ





**మణికొండ,సెప్టెంబర్10(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాభిప్రాయ సేకరణతో చొరవ చూపుతున్నామని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధి లోని మైహోమ్ కూడలి పరిసర ప్రాంతాలలో స్థానికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా ఆర్ఎంసీ ప్లాంట్ సమస్య తీవ్రమైందని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.ఆర్ఎంసీ ప్లాంట్ మూలాన రహదారి మొత్తంగా దెబ్బతిందని ఈ విషయంలో పలు మార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వివరించారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ఎంసీ ప్లాంట్ మూలాన వాతావరణ కాలుష్యం వలన పిల్లలు వయోజనులు అనారోగ్యం పాలవడం నానా అవస్థలు పడడం పాఠశాల విద్యార్థుల బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్ని విషయాలు సవివరంగా పెద్ద పెద్ద రాజకీయ నాయకులకు తెలిపి సహకారాన్ని అందించమని ప్రాధేయపడడం జరిగిందని అయినా లాభం లేకుండా పోయిందన్నారు.ప్రజా సంక్షేమ కోరి స్థానిక సంస్థ ది సిటిజన్స్ కౌన్సిల్ జోక్యం చేసుకొని గౌరవ హై కోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు హై కోర్టు ఇచ్చిన తీర్పుననుసరించి సదరు ఆర్ఎంసీ ప్లాంట్ ను మూసివేయడం జరిగిందన్నారు.ఆ ప్లాంట్ మూసి వేసినను వారి నిర్వాకం వలన దెబ్బతిన్న రహదారి మాత్రం అలాగే ఉన్నదని స్థానికులు వాపోతూ మున్సిపల్ అధికారులకు తెలిపితే ఈ రహదారి గండిపేట క్యాండుట్ కాలువకు అనుసంధానంగా ఉందని సదరు అధికారులకు తెలిపి వారి అనుమతి కొరకు వేచి చూస్తున్నామని అనుమతి రాగానే రహదారి మరమ్మత్తులు చేపడతమని మీన మేషాలు లెక్కిస్తున్నారన్నారు. నిజ నిర్ధారణగా ఇట్టి రహదారి గండిపేట క్యాండుట్ కాలువకు అనుసంధానంగా ఉన్న మాట వాస్తవం కాగా మరి గతంలో బందోబస్తుగా వేసిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు అనుమతి ఉందా?ఉన్నట్లయితే మళ్ళీ ఇప్పుడు మరమ్మత్తులు చేయడానికి అనుమతి అవసరమా?లేక ప్రజలను మభ్యపెట్టడానికి అనుమతి అఅసరమని అధికారులు కాకమ్మ కథలు చెబుతున్నారా?అసలుకు గతంలో అనుమతి గైకొన్నారా?లేదా అన్ని విషయాలు సవివరముగా మున్సిపల్ అధికారులు ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ప్రజా సొమ్ము దుర్వినియోగం కావడానికి కారణమైన రహదారి దెబ్బతీనడానికి సంబంధించిన ఆర్ఎంసి ప్లాంట్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోన్నారా?లేదా ఇప్పుడు తీసుకుంటారా.?ప్రజలకు తెలియ పరుస్తూ వెంటనే సదరు రహదారి పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ప్రజల తరపున వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,కిరణ్ యాలాల,గోరుకంటి విఠల్,బొడ్డు శ్రీధర్ మొహమ్మద్ ఆరీఫ్,సుమనళిని,బాబురావు మహేందర్,తిరుపతి,దేవి,తదితరులు పాల్గొన్నారు.

# దాడి కేసులో వ్యక్తికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష

**మందమర్రి,సెప్టెంబర్10(సూర్యరేఖ)**మందలించిన అన్నపై గొడ్డలితో దాడి చేసిన నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగారా జైలు శిక్ష,రూ.2 వేల రూపాయల జరిమానా విధిస్తూ మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి నిర్మల తీర్పు వెల్లడించారు.దేవాపూర్ పట్టణానికి చెందిన మిశినేని కార్తీక్ చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయి బంధువుల వద్ద పెరిగాడు.చదువు లేకపోవడంతో తాగుడికి బానిసై జులాయిగా తిరుగుతూ జీవనం సాగించేవాడు.ఈ క్రమంలో మందమర్రి నివాసి ఐన తన అమ్మమ్మ మేసినేని భీమక్కను డబ్బులు అడగగా,ఆమె నిరాకరించింది.దీనిపై ఆగ్రహానికి గురైన కార్తీక్ ఆమె తలపై బండరాయితో దాడి చేయగా,భీమక్క గాయపడ్డారు.ఈ ఘటనపై ఆమె కుమారుడు మేసినేని సంజీవ్ కార్తీక్‌ను మందలించాడు.తనను మందలించిన విషయాన్ని మనసులో పెట్టుకుని కక్ష్య పెంచుకున్న కార్తీక్,మూడు నెలల తర్వాత ఫిబ్రవరి 23 వ తారీఖున సంజీవ్ ఇంట్లో తల్లితో మాట్లాడుతున్న సమయంలో అతడిపై గొడ్డలితో దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది.అనంతరం సంజీవ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ కేసులో అప్పటి ఎస్ఐ శివకుమార్ ప్రారంభ విచారణ జరిపి,తర్వాత బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ భూమేష్ దర్యాప్తు కొనసాగించారు.నిందితుడికి జైలు శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు.ట్రయల్ సమయంలో కోర్టు కానిస్టేబుల్ ఈదునూరి సురేందర్ ప్రధాన సాక్షులను ప్రవేశపెట్టి,నిందితుడికి శిక్ష పడేలా కృషి చేశారు.కేసు విచారణ అనంతరం నిందితుడు కార్తీక్‌కు బుధవారం కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది.ఈ కేసు విజయవంతంగా ముగిసిన సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఇగ్గేటి భాస్కర్,బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్ అప్పటి విచారణ ఎస్సై భూమేష్,కోర్టు కానిస్టేబుల్ ఈ సురేందర్,లైసన్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లును రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# స్కాలర్షిప్ బిక్ష కాదు.. విద్యార్థుల హక్కు..!

విద్యాశాఖ మంత్రి లేక..విద్యా వ్యవస్థ నిర్వీర్యం..!

విద్యార్థుల కోసం మరో ఉద్యమం చేస్తాం..!

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి..

ఏబీవీపీ షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన..

శంషాబాద్ కన్వీనర్ చందు,హైదరాబాద్ మహానగర సంయుక్త కార్యదర్శి దార పవన్..!





**షాద్‌నగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** తెలంగాణలో మరో ఉద్యమం మిగిలేది ఉందని అది విద్యార్థుల కోసం కచ్చితంగా ఉద్యమన్ని ఉద్రుతం చేస్తామని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ హెచ్చరించారు.షాద్ నగర్ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుద చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో ఏబీవీపీ విద్యార్థులు భారీ ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దకు ర్యాలీగా వచ్చి నినాదాలు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలను మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి విద్యార్థుల ద్వారా గట్టి బుద్ధి చెబుతామన్నారు.విద్యాశాఖను స్వయంగా నేనే చూస్తున్నానని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి పెండింగ్ లో ఉన్న రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ ఎందుకు విడుదల చేయరని ప్రశ్నించారు.విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే గత పాలకులకు వచ్చిన పరిస్థితి వస్తుందని జోష్యం చెప్పారు.స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో వేలాది మంది పేద,మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక కళాశాలలో ఫీజులు కట్టలేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నటువంటి దుస్థితి నెలకొందన్నారు. చదువు పూర్తి అయినటువంటి విద్యార్థులు రియంబర్స్మెంట్ రాక ఫీజులు కట్టలేక కనీసం చదివిన సర్టిఫికెట్లు తీసుకోకుండా విద్యార్థులు అరకొరా పనులు చేసుకుంటున్న దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నదని ఆందోళన చెందారు. మరోపక్క 21 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ కేజీవీబీలు,గురుకులాలు,ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఫుడ్ పాయిజన్ ఘటనలతో ఇప్పటికే 106 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దౌర్భాగ్యమైన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రాణాలు పోతున్న లెక్కచేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ సిఎం పదవికి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వ వైఫల్యం వల్ల సంక్షేమ హాస్టల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేసి విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టంగా



రూపుదిద్దాలని డిమాండ్ చేశారు.లేనియెడల రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ ధర్నా నిరసన కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ తెలగమల్ల చందు హైదరాబాద్ మహానగర సంయుక్త కార్యదర్శి దార పవన్ కళ్యాణ్,నగర కార్యదర్శి నవీన్ నాయక్, నవీన్ కోమల్ వినయ్ సాయి జశ్వంత్, రాంచరణ్ రమేష్ పాండు భరత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి చిట్యాల ఐలమ్మ 48వ వర్ధంతి వేడుకలు





**నిజాంపేట,సెప్టెంబర్10(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం రజక కులస్తుల ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 48వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మని ఆమె విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు.చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. అనంతరం నందిగామ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు మామిడాల వెంకట్, మామిడాల లింగం బాలయ్య దుబ్బారాజయ్య, పర్శరాములు రమేష్ పర్శ రాములు,లక్ష్మి,రాజవ్వ, తీర్మాలయ్య శ్రీనివాస్ రామకృష్ణ,నందిగామ అధ్యక్షులు సాంగు దుర్గయ్య ఉపాధ్యక్షులు పాపయ్య ఎల్లయ్య సభ్యులు నర్సింలు, పరుశురాములు రవి నాగరాజు,స్వామి, పరశురాములు ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

కాంగ్రెస్ నాయకులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..




**బెల్లంపల్లి,సెప్టెంబర్10(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర అపవాదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతుగా తెలిపారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు మైనారిటీ నాయకులు ఖదీర్ షహనా,తదితరులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై అసభ్యకర వ్యాఖ్యలు పెడుతూ,ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ అనుచిత వ్యాఖ్యలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా,రాష్ట్ర సమగ్రతను భంగం చేసే చర్యగా నిలుపుతూ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు,విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ,చట్ట పరిపాలన ద్వారా స్పందించనున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

## రెవెన్యూ సదస్సు సమస్యలను పరిష్కరించాలి..

ఆర్డీవో రమాదేవి




**నిజాంపేట,సెప్టెంబర్10(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతులకు యూరియా అందించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని,భూభారతి రెవెన్యూ సదస్సులో ఉన్నటువంటి సమస్యలను సత్వర పరిష్కారానికి దిశగా కృషి చేయాలన్నారు.సాదా బాయినామా దరఖాస్తులను పరిశీలన చేయాలని అధికారులకు సూచించారు.100 ఏండ్ల పైబడిన ఉన్న ఓటర్ల జాబితాను మరోసారి సరిచూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ఐ ఇమాద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,జూనియర్ అసిస్టెంట్ రమేష్,తాహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్,ను సద్వినియం చేసుకోండి..

ఎస్ఐ రాజేష్




**నిజాంపేట,సెప్టెంబర్10(సూర్యరేఖ)**సెప్టెంబర్ 13 నిర్వహించే జాతీయ లోక్ ఆదాలత్,ను సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట ఎస్ఐరాజేష్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...పోలీస్ కేసులకు సంబంధించి ఆక్సిడెంట్,కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, భూతగాదాలు వివాహ సంబంధానికి సంబంధించిన కేసులపై రాజీ పడదగిన కేసులో రాజీ పడి కేసును క్లోజ్ చేసుకోగలరని సూచించారు.రాజీమార్గమే రాజమార్గమని,రాజీ ద్వారా కేసును పరిష్కరించుకోవచ్చని,కేసు నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## జలమండలి సమస్యలపై కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సమీక్ష..

పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన కార్పొరేటర్

**ఉప్పల్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** జలమండలి సమస్యలపై అధికారులతో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు.నాచారం డివిజన్లో ఇప్పటికే సుమారు రూ.2కోట్ల డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిధులు మంజూరు చేయించడం జరిగింది.మంజూరైన పనులను ఇదివరకే ప్రారంభించడం జరిగిందని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి అయ్యేలా చూడాలని జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్,కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సూచించారు. కొత్తగా ఎనిమిది ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీరాఘవేంద్రనగర్ లోని వీధి నెంబర్ 3, 5,7లలో కొత్త మంచినీటి పైప్లైన్ కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ పరిధిలో దాదాపు కొత్తగా 80 శాతం డ్రైనేజీ,మంచినీటి పైపులైన్లు పూర్తి చేశామని,మిగిలిన వాటిని అతి త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్,భూపాల్ రెడ్డి, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్,తదితరులు పాల్గొన్నారు.



# కులాల,పార్టీలకు అతీతంగా అతిత్వరలో మల్లాపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ





**నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ..**

**ఉప్పల్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలిభూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం బుధవారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు వివిధ పార్టీ నాయకులు పాల్గొని ఐలమ్మ ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న మహనీయుల విగ్రహాల గుట్ట మీద త్వరలో ఏర్పాటు చేసే చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... పార్టీలకు కులాలకు అతీతంగా మల్లాపూర్ లో విగ్రహం ఏర్పాటు చేసి త్వరలోనే ఆవిష్కరిస్తామని తెలిపారు.చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు అన్ని పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన తెగువ వీరత్వం తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక

**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని,తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని,వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగిరెడ్డీ,తోఫిక్,సుధాకర్ రెడ్డి రఫిక్ శ్రీకాంత్ యాదవ్ జలీల్ పాష,గరిక సుధాకర్ కంది శ్రవణ్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,సంధ్య రాణి, దానయ్య కృష్ణ, జిత్తు మొగిలిలింగం సత్యనారాయణ,అరుణ్ సాయి, విజయ్ కుమార్ శీను భీమేష్ బిక్షపతి గడ్డం లక్ష్మారెడ్డి,ఉపేందర్ రెడ్డి రాజిరెడ్డి,పూస సత్తాన్న విజయ్ ముత్యాల బాబు కె.స్వామి,జి. స్వామి సందీప్ భాస్కర్,షకీల్ సుధాకర్ సతీష్ గౌడ్, శగ శ్రీధర్ పెంటయ్య రాజమల్లు,చెంచులు వెంకటేశ్వరరావు మల్లేష్ సచిన్ బుల్లెట్ అశోక్, అశోక్,వినేష్,మంగ శోభ, గాయత్రి,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర నూతన కార్యదర్శి బండారు విజయలక్ష్మిని సన్మానించిన ప్రభు పూజారి..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన కార్యదర్శిగా నియమితులైన బండారు విజయలక్ష్మి,ని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహ కారదర్శి ప్రభు పూజారి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి,మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రభు పూజారి మాట్లాడుతూ...భారత ప్రధాని నరేంద్రమోధీ నేతృత్వంలో చేపట్టే కార్యక్రమాలకు ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్,డేటా సెల్ కన్వీనర్ సాలగ్రామ భానుప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు 4016 జీవన భృతి ఇవ్వాలి



**బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సిద్ధారాములు**

**కామారెడ్డి,సెప్టెంబర్10(సూర్యరేఖ)**గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులందరికీ రూ. 4,016 జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం ఆఫీసులో బుధవారం బిఎల్ టియు రెండవ రాష్ట్ర మహాసభకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమకు పుట్టినిల్లు అయిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 11,12 తేదీల్లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్టియూ రాష్ట్ర రెండవ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్టియు రాష్ట్ర కోశాధికారి ఎస్.డి సయ్యద్,జిల్లా నాయకురాలు గంగమని కృష్ణమ్మ,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత..



**శంషాబాద్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా గంజాయి లభ్యమైంది.విమానాశ్రయంలో హైడ్రోపోనిక్ గంజాయిని డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు.హైదరాబాద్ కు చెందిన సయిాద్ రిజ్వి కొన్నిరోజుల క్రితం బ్యాంకాక్ వెళ్లాడు.బ్యాంకాక్ నుంచి స్వదేశానికి వస్తున్న క్రమంలో 13.9 కిలోల గంజాయిని తన సామగ్రిలో రహస్యంగా పెట్టుకొని థాయ్ ఎయిర్వేస్ విమానంలో ఎక్కి శంషాబాద్ లో దిగాడు.రిజ్వి ప్రవర్తనపై భద్రతాధికారులకు అనుమానం రావడంతో అదుపులోకి తీసుకున్నారు.సయ్యద్ రిజ్వీ లగేజీని తనిఖీ చేయగా..అతని వద్ద 13.9 కిలోల గంజాయి లభ్యమైంది.దీంతో అతడిని అరెస్ట్ చేశారు.పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** ఈనెల15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించి పోలీసు అధికారులకు సూచనలు చేశారు.సభ ప్రాంగణం ముఖ్యమంత్రి హెలిపాడ్ ప్రాంతం ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు విఐపి రాకపోకాల మార్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,ట్రాఫిక్ నియంత్రణ విఐపి రాకపోకలు భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని సూచించారు.ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు,సూచికలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని అన్నారు.ప్రతి విభాగంలో అధికారులు,సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరసింహారెడ్డి,కామారెడ్డి ఏఎస్పీ చైతన్యరెడ్డి, కామారెడ్డి పట్టణ సిఐ నరహరి,కామారెడ్డి రూరల్ సిఐ రామన్, దేవునిపల్లి ఎస్సైతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీర తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మకు ఘన నివాళి..



**ఉప్పల్,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు సౌడారం సుభద్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ రింగ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీర తెలంగాణ యోధురాలు చాకలి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధానకార్యదర్శి జ్యోతి ఉపేందర్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

**ఈ సందర్భంగా జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూ...**

రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్ర జెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు.చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారని ఆమె పోరాట స్ఫూర్తి,ధైర్యం ఈతరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు,రాగాల లక్ష్మి,కోశాధికారి,సట్టు రవి, జిల్లా కమిటీ సభ్యులు,మామిడాల ఉమ,కే. రాంబాబు,పి.సారయ్య,ఏ.లింగం,కే.సోమయ్య,కే. మహేందర్ ఏ.సత్తయ్య పైళ్ళ నరసింహ,ఏ.స్వామి, ఎస్.సుభద్ర,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో డ్రైనేజీ సమస్యపై పర్యటించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్

ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం..



**ఉప్పల్,సెప్టెంబర్10 (సూర్యరేఖ)**రామంతపూర్ మల్లీశ్వర్స్ ఫంక్షన్ హాల్ గాంధీనగర్ లో డ్రేనేజీ సమస్యపై గాంధీనగర్ వాసులు రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సమస్యపై రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ గాంధీనగర్ లో బుధవారం కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి అధికారులు సమస్య పరిష్కరించాలని చెప్పడం జరిగింది.వాటర్ వర్క్స్ డీజీఎం రజినీకాంత్ రెడ్డి తన సిబ్బందితో గాంధీనగర్ లో పర్యటించి ఉన్న డేనేజీ సమస్య శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి గాంధీనగర్ అధ్యక్షులు మొగలి లింగం బిక్షపతి జాంగిర్ భాయ్, అశోక్,నరేష్,మహారాజ్ చందునాయక్, అబ్దుల్, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి:

గున్నాల రంగారెడ్డి.



**నాంపల్లి,హైదరాబాద్, సెప్టెంబర్10 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పాలనతో విసిగిపోయి న ప్రజలు బీఆర్ఎస్ హయాంలోని కేసీఆర్ పాలనను కావాలంటు న్నారని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కా ర్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారి నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందే అని పట్నం పల్లె,ఊరు,వాడ ప్రజానీకం,తెలంగాణ రైతాంగం నీరు లేక, యూరియా దొరక్క,10 ఏండ్ల కేసీఆర్ పాలనను రైతులు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మోసపోయామనే భావనలో మెజారిటీ ప్రజలు రేవంత్ పై తిట్లతో రెచ్చిపోతున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని,ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో సగానికి పైగా సీట్లు బీఆర్ఎస్ గెలిచే అవకాశం ఉందన్నారు.కేసీఆర్ సూచిస్తే ఉప ఎన్నికలకు ఆయా నియోజకవర్గాలలో సన్నద్ధతను ఇప్పటి నుంచే ప్రారంభిస్తామని,స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేలా నాయకులు, కార్యకర్తలతో గట్టిగా కృషి చేస్తామని అన్నారు.రాష్ట్రానికి కాంగ్రెస్ పాలనలో అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేసారు.

## గణనాధునికి ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు.!

మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో భాద్రపద మాసం..సంకష్టహర చతుర్థి పూజలు.!
అన్నదానం నిర్వహించిన ఖండేల్వాల్ జగదీశ్ శర్మ
హాజరైన పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



**షాద్ నగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** భాద్రపద మాసం సంకష్ట హర చతుర్థిని సందర్భంగా పట్టణంలోని వినాయక గంజ్ గణపతి దేవాలయంలో మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో భాద్రపద మాసం సంకష్టహర చతుర్థి పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు.ఖండేల్వాల్ జగదీష్ శర్మ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సాయి మిత్రయూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు కత్తి శేకరప్ప ప్రవంతి దంపతులు,బీఆర్ఎస్ నాయకుడు ఏ. అభిలాష్,అమరలింగేశ్వర ప్రవీణ్,అంతటి కోటి లింగంగౌడ్,శేరి శ్రీనివాస్ రెడ్డి,పోలే రాజేశ్వర్,బిక్కు మల్ల శ్రీనివాస్,సుప్ప నర్సింలు,గోపాల్,శ్రీధర్,సుదీప్ జాదవ్ దంపతులు,శేఖర్ రెడ్డి,రాధా దంపతులు,నందు దంపతులు,శ్రావణ్ సాయి,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, తాడిశెట్టి ప్రకాష్,గోవింద్, మహావీర్ రాజేష్ మాలాని, ఆలయ పూజారి పండిట్ రాజన్,శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఐలమ్మ





మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు,రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్

**ఉప్పల్,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు,రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ అన్నారు.రామంతపూర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ తొలి భూపోరాటానికి నాంది పలికిన సాహస వనిత అన్నారు.రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్ర జెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు.తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారని,ఆమె పోరాట స్ఫూర్తి,ధైర్యం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మురళి, పూసంధర్వే,ఎస్.మల్లేష్ యాదవ్,అలివేలు మంగ, బి.నరసింహ కె.లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా నేనుంటా






బీఆర్ఎస్ సీనియర్ నాయకులు
రవీందర్ యాదవ్

**షాద్ నగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గోశికె నర్సింలు,బీఆర్ఎస్ కార్యకర్త నాగిళ్ళ బాలరాజ్,లు ఇటీవల ప్రమాదంలో గాయపడ్డాడు.ఈ విషయం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై.రవీందర్ యాదవ్ తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.రవీందర్ వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి,మాజీ సర్పంచులు సావిత్రి బాలరాజ్ గౌడ్,వెంకట్ రెడ్డి,నవీన్ కుమార్,మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్,నాయకులు మధుగౌడ్ రాంరెడ్డి, జమాల్ కృష్ణ భాస్కర్ రామస్వామి, కృష్ణారెడ్డి నరసింహారెడ్డి కిషోర్ నరేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి రామకృష్ణ,తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**ఉప్పల్,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ పోరాట వీరవాణిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ఆమె చిత్రప టానికి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించడం జరి గింది.ఈ సందర్భంగా కార్పొ రేటర్ గీతాప్రవీణ్ మాట్లాడు తూ...భూమి కోసం,భుక్తి కోసం బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం సాయుధ పోరాటంలో తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) అని కొనియాడారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనమని అన్నారు.చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముది రాజ్,కొండల్ రెడ్డి,జగన్,ముద్దం శ్రీనివాస్,అబ్బో బాయ్,కోలారి శ్యామ్ సదా నంద్ లింగం,రాకేష్, రాజు ప్రసాద్,కృష్ణ, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న సేవా కార్యక్రమాలు

భాజపా జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు



**కామారెడ్డి,సెప్టెంబర్10(సూర్యరేఖ)**సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకొని 15 రోజులపాటు మొక్కలు నాటడం రక్తదానం అన్నదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు తెలిపారు.కామారెడ్డి జిల్లా కేంద్రం, బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ సన్నాక సమావేశాన్ని బుధవారం నిర్వహించారుఈ కార్యక్రమానికి భాజపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం నీలం చిన్నరాజులు మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలనను ప్రజలకు మరింత బలంగా తెలియజేయాలని అన్నారు బూత్ స్థాయిలో జాతీయ జెండా ఎగర వెయ్యాలని,అదే రోజు భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే భారత 15 ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్,కు అభినందనలు తెలిపారు.సిపి రాధాకృష్ణన్ అపారమైన జ్ఞానం,అనుభవం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తాయని నీలం చిన్నరాజులు పేర్కొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటింగ్ ను జయప్రదం చెయ్యండి

**సొంతింటి కలను సాకారం చేసుకోండి..**




**మందమర్రి,సెప్టెంబర్10(సూర్యరేఖ)** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలింగ్ లో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సొంత ఇల్లు కావాలా.. క్వార్టర్ కావాలా..అనే అభిప్రాయాన్ని తమ ఓటింగ్ ద్వారా తెలిపి సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సాంబార్ వెంకటస్వామి, కార్యదర్శులు అల్లి రాజేందర్,లు కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... అసెంబ్లీ,సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా అన్ని యూనియన్ లు,ప్రభుత్వాలు సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముఖం చాటేశారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు కావాలా.. క్వార్టర్ కావాలా..అనే అభిప్రాయాన్ని తెలుసుకు నేందుకు ఈ నెల11,12తేదీలలో సింగరేణి వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో కార్మికులతో ఓటింగ్ నిర్వహిస్తు న్నామని,దీనిపై కార్మికులకు సమావేశాలు, కరపత్రాలు,సోషల్ మీడియా వివిధ రూపాలలో ప్రచారం చేపట్టి కార్మికులకు అవగాహన కల్పించామన్నారు. ఈ వినూత్న కార్యక్రమానికి కార్మికుల నుండి అనూహ్యమైన స్పందన వస్తుం దని వారు స్పష్టం చేశారు. కార్మికులు స్వచ్ఛందం గా ముందుకు వచ్చి గని/డిపార్ట్ మెంట్ వద్ద ఏర్పాటు చేసిన డబ్బాలలో నాయకులు అందజే సిన పోలింగ్ స్లిప్పులో తమ అమూల్యమైన అభిప్రాయాన్ని తెలిపి బ్యాలెట్ బాక్స్ లో వేయలని కోరారు.ఈ పోలింగ్ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగడానికి యాజమాన్యం సహకరించాలని అన్నారు.ఎవరి మాయ మాటలు నమ్మకుండా,ఎవరికి భయపడకుండా సిఐటియును నమ్మి ముందుకు వచ్చి ఓటింగ్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# యూరియా కోసం మహిళలు,రైతన్నల ఆందోళన





**యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు..**
**ఒక్క యూరియా బస్తా కోసం ఇంటిల్లిపాది పడిగాపులు.!**
**ప్రభుత్వాలు మాపైన కనికరం చూపాలంటూ రైతుల ఆవేదన..**

**షాద్ నగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** యూరియా కోసం మహిళలు,రైతులు ఇక్కట్లు పడుతున్నారు. పీఏసీఎస్ కేంద్రాల వద్ద రాత్రి నుంచే పడిగాపులు కాస్తున్నారు.అక్కడే టిఫిన్ బాక్సులు తెచ్చుకుని భోజనాలు చేస్తున్నారు. మంచాలు తెచ్చుకుని నిద్రిస్తున్నారు.ఇంటిల్లిపాదీ పడిగాపులు కాచినా ఒక్క యూరియా బస్తా కూడా దొరక్కపోవడంతో ప్రధాన రోడ్లపై భారీగా క్యూలైన్లుగా మారాయి. పీఏసీఎస్ వద్ద అన్నదాతలు తెల్లవారు జామునుంచే పడిగాపులు కాస్తున్నారు. మహిళలు చిన్న పిల్లల తల్లులు ఆఖరికి చేతకాని పెద్దవారు కూడా క్యూలో నిలబడ్డారు.ఏ రైతన్నని కదిలించినా వారి ఆవేదన వర్ణనాతీతం.గతంలో కంటే ఈసారి అధిక ఇబ్బందులు ఎదురు కుంటున్నాము.కేంద్ర ప్రభుత్వం చెప్పే విషయం ఏమిటంటే ఈలోపం రాష్ట్ర ప్రభుత్వానిదే అంటుంది,అలాగే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రనిదని ఇలా ఒకరిపై ఒకరు చెప్పుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.నెలల కొద్దిగా పడిగాపులు కాసినా ఒక్క బస్తా కూడా లభ్యం కాలేదు.తిండీ తిప్పలు మానీ ఇంటిల్లిపాదీ అందరం ఇక్కడే ఉంటున్నాము.ఇకనైనా ప్రభుత్వాలు మాపైనా కనికరం చూపించాలి,అంటూ రైతులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మెదక్ ఎస్పీ కార్యాలయంలో క్రికెట్ మైదానం ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన ఎస్పీ





**మానసిక ఉల్లాసం కోసం క్రీడలు కీలకం..**
**మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు**

**మెదక్/కొల్చారం,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో క్రికెట్ మైదానం ఏర్పాటు పనుల శంకుస్థాపన బుధ వారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం కోసం క్రీడలు కీలకమని పేర్కొన్నారు. విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడంలో, క్రమశిక్షణ,జట్టు భావన,ధైర్యం పెంపొందించుకోవడంలో క్రీడల ప్రాధాన్యం అపారమని ఆయన తెలిపారు.పోలీస్ శాఖలోని యువ సిబ్బంది ప్రతిభను వెలికితీయడానికి మరియు క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఈ క్రికెట్ మైదానం అనుకూలంగా ఉపయోగపడుతుందని ఎస్పీ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా పోలీస్ కుటుంబ సభ్యులు కూడా ఈ మైదానాన్ని వినియోగించుకునే అవకాశం కల్పించబడుతుందని చెప్పారు.భవిష్యత్తులో ఇతర ఆటల కోసం కూడా వేదికలు ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్,సి.ఐలు రాజశేఖరరెడ్డి,సందీప్ రెడ్డి, ఆర్ లు శైలందర్ రామకృష్ణ,ఆర్ఎస్.ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది..పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలి

**విద్యార్థులను సక్రమ మార్గంలో నడిపే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే..**
**బీరప్పగారి గాలయ్య**



**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్10 (సూర్యరేఖ)** ఉపాధ్యాయులు పిల్లలకు మార్గదర్శిగా, స్నేహితుడిగా ఉండాలని ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి,ట్రాస్మా గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్,విఘేశ్వరా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు,ఇతర అంశాలలో కూడా ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలన్నారు.విద్యారంగం నుండి వచ్చి దేశానికి విశిష్ట సేవ చేసిన వ్యక్తి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. జ్యోతిరావుపూలే,అబ్దుల్ కలాం వంటి వారు విద్యారంగం నుండి ఉన్నత స్థానానికి ఎదిగారని పిల్లలకు గుర్తు చేశారు.విద్యార్థులకు తల్లితండ్రుల తరువాత గుర్తుకొచ్చేది గురువు అన్నారు.ఆలాంటి గురువు విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగి వారిని సక్రమ మార్గంలో నడిపించవలసిన గురుతర బాధ్యత ఉపాద్యాయులపై ఉందని అన్నారు.

## డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టాలి..

**ఎల్బినగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**




**ఉప్పల్,సెప్టెంబర్10(సూర్యరేఖ)**మీర్ పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టాలని ఎల్బినగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ వినతి పత్రంలో డివిజన్ సంబంధించి కృష్ణానగర్ కాలనీ,సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నిర్మాణం,రాజీవ్ నగర్ యూత్ బిల్డింగ్ నిర్మాణం,కైలాసగిరి 30ఫీట్ రోడ్డు నిర్మాణం,లక్ష్మీనగర్ కాలనీ స్మశాన వాటిక,నోమ కళ్యాణమండపం పక్కనే ఉన్న గౌడ,ఎస్సీ స్మశానవాటికలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,స్మశాన వాటికల ప్రహరీని పెంచుతూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

## బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ప్రవేశాల రిజిస్ట్రేషన్ ప్రారంభం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఎం.ఎ.పొలిటికల్ సైన్స్,ఎం.ఎ. ఇంగ్లీష్,ఎంకాం కోర్సుల్లో ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ ఈ నెల15వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలిపారు.సిపి గెట్-2025లో ఉత్తీర్ణులైన విద్యార్థులు,ఎస్సీ విద్యార్థులు,ఎస్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం వెబ్ ఆప్షన్స్18 నుండి20 వరకు పెట్టుకోవాలని సూచించారు.డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ...గత సంవత్సరం ప్రారంభమైన పీజీ సెంటర్ విజయవంతంగా కొనసాగుతోందని వివరించారు.స్థానిక విద్యార్థులకు ఇది గొప్ప అవకాశం అని అభిప్రాయ పడ్డారు.వివరాలకు ఫోన్ నెంబర్ 9959269975 లో సంప్రదించవలసిందిగా కోరారు.

# పెత్తందార్లకు సింహస్వప్నం

**చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకం..**
**చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి ప్రేరణ..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మైలర్ దేవ్ పల్లిలోని శివాజీ విగ్రహం వద్ద ఐలమ్మ చిత్రపటానికి ఎస్.వెంకటేష్,పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...తొలి భూపోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ,భూమి కోసం,భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు.దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి ప్రేరణ అని ఎస్.వెంకటేష్ అన్నార.అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ఒక నిదర్శమని అన్నారు.ఆనాటి భూసామ్య వ్యవస్థ,కట్టుబాట్లు,సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు.నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు.ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారన్నారు. ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తి దాయకమని కొనియాడారు.చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని,ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపు నిచ్చారు.ఐలమ్మ ఆనాడు నిజాం నవాబులకు, జమీందార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చి తన కుటుంబాన్ని సైతం పోరుబాటలో నడిపిన ఘనత ఐలమ్మకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు రజక,ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్,ఉప్పల్ శ్రీను,కొంపల్లి జగదీష్, సునీల్, శేఖర్,శ్రీకాంత్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, ఎడ్లకాడి అనిల్,మహేందర్ ముదిరాజ్ వెంకటరమణ బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో అన్యాయం,అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి





**చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకం..**
**జీవితం నేటి తరాలకు మార్గదర్శకం..**
**మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్/ కొల్చారం,సెప్టెంబర్10(సూర్యరేఖ)**మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ40వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా బిసి అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్,ఏవో యూనస్,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి బి.సి.సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం,సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్,లతో కలిసికలెక్టర్ పూలమాలేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... సమాజంలో అన్యాయం అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమన్నారు. జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివి అన్నారు.ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం,మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు.ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని,నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం,సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది,రజక సంఘాల బాధ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# 2025 నాటికి టీ.బి.అనే వ్యాధిని వేలిమేయాలి





**మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. రాఘవేందర్ రెడ్డి**

**నారాయణపేట,సెప్టెంబర్10(సూర్యరేఖ)** మరికల్ మండలం,ఎలిగండ్లగ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారం మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టి.బి.ముక్త్ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగింది.అందులో భాగంగా మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కిరీటి విలేకరులతో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరిచినటువంటి టీ.బి.ముక్త్ అనే వ్యాధిని యావత్ భారతదేశం నుండి 2025 సంవత్సరం వరకు వెలిమేయాలని, కేంద్రం ఆదేశాల ప్రకారం క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి గ్రామం లో 60 సంవత్సరాల వయసు కలిగిన ప్రజలకు బిపి టీబి షుగర్,మద్యపానం ధూమపానం,సేవించే వారికి అవగాహన కల్పించి వారికి ఉన్న రోగ వ్యాధులను రక్త పరీక్షల ద్వారా చేయించడం,వారి శారీరక వ్యాధులనుబట్టి చికిత్సలు చేయడం జరుగు తుందని అన్నారు. ఎలిగండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన క్యాంపు కార్యక్రమంలో ఓ.పి. ప్రకారం 80 మంది స్క్రీన్డ్ రోగులు,ఎక్సరే రోగులు75 మంది, స్ఫుటం పరీక్ష చేయించుకున్న వారు12మంది రోగులు,వైరల్ స్క్రీనింగ్ డోని చేయించుకున్న 80 మందిరోగులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ కిరీటి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్రరెడ్డి,డాక్టర్ కిరీటి,డాక్టర్ రామస్వామి డాక్టర్ శ్రావణి ఎస్.సువర్ణ సూపర్ వైజర్, ఎం.మంజులాదేవి సూపర్ వైజర్,సత్యనారాయణ ల్యాబ్ టెక్నీషియన్ చెన్నకేశవులు,టీబి సూపర్ వైజర్ పద్మ సంధ్య వరలక్ష్మిఏఎన్ఎం,శోభారాణి ఏఎన్ఎం,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న అరుణ్ కుమార్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ ఉరుసు ఉత్సవాలలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపు.3 బస్తీలో ఎస్.కె.షానూర్ అధ్వర్యంలో మౌలానా షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ యూత్ అధ్యక్షులు వాసు, అస్లాం ఇర్ఫాన్, పాషా,తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో అన్ని పాఠశాలకు చెస్ బోర్డులు పంపిణీ..

**యూ.ఎస్.ఏ.కాశప్ప**




**నారాయణపేట,సెప్టెంబర్10(సూర్యరేఖ)** దామరగిద్ద మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మొగల్ మడక గ్రామానికి చెందిన యు. ఎస్.ఏ కాశప్ప తన సొంత నిధులతో అన్ని పాఠశాలకు చెస్ బోర్డు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల తహసిల్దార్ తిరుపతయ్య,ఎస్సై రాజు,ఎంపీడీవో,ఎంఈఓ కృష్ణారెడ్డి,క్యాతనపల్లి హెచ్ ఎం, అలాగే వివిధ స్కూల్ నుంచి వచ్చిన ఉపాధ్యాయులు,మొగల్ మడక మాజీ సర్పంచ్ మహిపాల్,మాజీ ఉపసర్పంచ్ బుగ్గప్ప,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..



**మందమర్రి,సెప్టెంబర్10(సూర్యరేఖ)** తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు పట్టణంలోని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.మహిళా కాంగ్రెస్ నాయకురాలు బత్తుల సరిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్బంగా బత్తుల సరిత మాట్లాడుతూ...మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ఒక నిదర్శనం అని అన్నారు.భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,కొంగు నడుము చుట్టి,చేత కొడవలి పట్టి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనల ఎగిసిపడేలా చేసిన చాకలి ఐలమ్మకు తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని,ఆమె పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం రజాకారుల ఉద్యమం భూస్వామ్య పెత్తందారుల విధానాలకు విరోచితంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మదని కొనియాడారు. ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని సమస్యల సాధనకు చైతన్య వంతులై పోరాడేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు కొడాలి శ్రీలత,దాసరి సమత, తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాల ఏర్పాటుతో నేర నియంత్రణ

**ప్రజా భాగస్వామ్యంతో 9సీసీ కెమెరాల ఏర్పాటు..**
**పట్టణ ఎస్సై రాజశేఖర్**

**మందమర్రి,సెప్టెంబర్10(సూర్యరేఖ)**నిఘా నేత్రాల ఏర్పాటుతో నేర నియంత్రణ సాధ్యమని అనుమానస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు ఇది చాలా ఉపయోగకరమని,ప్రతి ఒక్కరు తమ కాలనీ వాసుల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ కోరారు. పట్టణంలో నేరాల నియంత్రణే లక్ష్యంగా,శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పట్టణ పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసిన 9 నిఘానేత్రాలను స్థానిక ఎస్సై రాజశేఖర్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ”కమ్యూనిటీ పోలీసింగ్”లో భాగంగా,స్థానిక ప్రజలు,కాలనీ సంక్షేమ సంఘం సహకారంతో రాజీవ్ నగర్ కాలనీలో 9 అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ...నేరాల నియంత్రణే లక్ష్యంగా,శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,ప్రతి ఒక్కరు వారి వారి కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని,వీటిని ప్రతి చోట





ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో కీలకంగా మారుతున్నాయని అన్నారు.ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నేర రహిత సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ ఆయన స్పష్టం చేశారు.సిసి కెమెరాలు ఏర్పాటు భద్రత కవచం ఏర్పడుతుందన్నారు.కాలనీలోని ప్రధాన రహదారులు,కూడళ్లపై నిరంతర నిఘా ఉంటుందని, అనుమానిత వ్యక్తుల కదలికలను పసిగట్టి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం సాధ్య మవుతుందని,దొంగతనాలను నియంత్రించడం,నేరస్తులను వేగంగా గుర్తించి పట్టుకోవడం సులభమవుతుందన్నారు.అంతే కాకుండా ఏదైనా సంఘటన జరిగినప్పుడు, రికార్డయిన సీసీ ఫుటేజ్ ద్వారా బలమైన సాక్ష్యాధారాలుగా పరిగణించడం జరుగుతుందన్నారు.పట్టణ ప్రజలు పోలీసులతో సహకరించి ప్రతి కాలనీలలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వారిని ఎస్సై శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు,కాలనీ వాసులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి

**వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చిట్యాల ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం..**
**భూనిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి**

**నారాయణపేట,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** తెలంగాణ రైతాంగా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్దంతి నారాయణపేట జిల్లా కేంద్రంలో భూనిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జీ.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, జరిగిన మహత్తరమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిప్పు కనుక చాకలి ఐలమ్మ అని అన్నారు.ఐలమ్మ పంట పొలంలో పాడి పండిం చిన పంట తీసుకపోవడానికి విసు నూరు దొరలు వస్తే అప్పటి సంఘం అండదండలతో ఐలమ్మ రోకలి బండతో తరిమికొట్టిన వీర వనిత అని కొనియాడారు.ఆ పోరాటమే దొరలకు వ్యతిరేకంగా సామాన్యులు తిరగబడగలం అని ధైర్యాన్ని నింపిందని అన్నారు. ఆమె ఉద్యమ స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణగా చూపిస్తు ప్రజల



మధ్య చిచ్చుపెట్టాలని చేస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కులాలు మతాలకు అతీతంగా భీమిరెడ్డి నర సింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి,మల్లు స్వరాజ్యం, షోయాబు ల్లాఖాన్,బందగి ముగ్ధమ్ మొయి నుద్దీన్,లాంటిఎందరో వీరుల రక్త తర్పణంతో పదివేల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని 4వేల గ్రామాలు స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడ్డాయని గుర్తు చేశారు. సెప్టెంబర్ 10 నుండి17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు పల్లె,పల్లెన వాడ వాడన,ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపా ల్,సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం, భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు మచ్చందర్, భూనిర్వాసితుల సంఘం సలహాదారులు కృష్ణ మడివాలు,వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం..

**నారాయణపేట,సెప్టెంబర్10(సూర్యరేఖ):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణిగదిలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,ఇతర జిల్లా శాఖల అధికారులు,వివిద కులసంఘాల ప్రతినిధులు,పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ..పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగ చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు



చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని,ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులు ఉద్యోగులు,రజక సంఘం జిల్లా నాయకులు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గింపు చారిత్రాత్మక నిర్ణయం..

**బండారి రాధిక.**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్10 (సూర్యరేఖ)** జిఎస్టి తగ్గింపు దేశ ప్రజలకు పెద్ద ఊరట కలిగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్,లు జిఎస్టీపై కీలకమైన తగ్గింపు చర్యలు చేపట్టడం చారిత్రాత్మకమని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక అన్నారు.ఈ సందర్భంగా బండారి రాధిక మాట్లాడుతూ...ఈ నిర్ణయం వల్ల మధ్య తరగతి,చిన్న వ్యాపారులు సాధారణ వినియోగదారులు నేరుగా లాభపడతారని ఆమే పేర్కొన్నారు. ప్రజల ఆర్థికభారం తగ్గించే దిశగా మోడీ సర్కార్ ఎల్లప్పుడూ ముందుం టుందని,దీనికి నిదర్శనం ఈ జిఎస్టీ సవరణలేనని రాధిక తెలిపారు. పేద,మధ్యతరగతి ప్రజల అవసరాలైన నిత్యావస వస్తువులు గృహోపకర ణాలు వంటి వాటిపై జీఎస్టీ 12,18శాతం నుండి కేవలం 5శాతంకి తగ్గిందన్నారు.హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని,మెడిసిన్స్ చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత,ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిం దన్నారు.జీఎస్టీపై సంచలన నిర్ణయం తీసుకొని ప్రజలకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,కు,కేంద్ర నాయకత్వానికి ఈ సందర్భంగా బండారి రాధిక కృతజ్ఞతలు తెలిపారు.


## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి..

**సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్.**




**కామారెడ్డి,సెప్టెంబర్10(సూర్యరేఖ)** భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 10 చాకలి ఐలమ్మ వర్ధంతి నుండి17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజల కండగా నిలబడ్డారని అన్నారు.పోరాటంలో10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని,వెట్టిచాగిరి రద్దు చేయబడిందని జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు.పోరాటంలో అనేకమంది ముస్లింలు ముగ్దీమ్ మోయిాద్దిన్,సోయబుల్లా ఖాన్,షేక్ బందగి తదితరులు నిజాంపాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని అన్నారు.ఈ రాష్ట్రంలో సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టు లేనని అన్నారు.ఈ చరిత్రను జరపాలని చూస్తే సూర్యునిపై ఉమ్మేసినట్టేనని తెలిపారు.ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్,కొత్త నరసింహులు, ఎండి ఖలీల్,తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్యూరీ ఫైర్ మెటీరియల్ వితరణ..



**ముస్తాబాద్, సెప్టెంబర్11 (సూర్యరేఖ)** నాటి విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు నేటి విద్యార్థులకు ఉండవద్దనే ఉద్దేశంతో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని,చిట్నేని మాధవి వేంకటేశ్వర రావు,గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.77 వేలు,ఆర్ ఓప్లాంట్ వాటర్ ప్యూరీఫైర్ మెటీరియల్, అలారం బెల్,ను అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాఅధికారి,నిమ్మ రాజిరెడ్డి,పాఠశాల ప్రాధానోపాద్యాయులు లక్ష్మిపతి ఉపాధ్యాయులు ఎల్లయ్య వెంకటేశ్వర్లు వేణు శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు చిట్నేని అంజన్ రావు,శ్రీనివాస్‌రావు షాడ శ్రీనివాస్ విద్యాసాగర్ రావు,కోల అక్షయ్,ఏళ్ల గౌడ్,సడిమెల బాలయ్య,సబ్బని కమలాకర్, బొంపెల్లి సురేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుని ఆశీర్వాదం ఉండాలి







**రాజేంద్రనగర్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** భారత దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వారి పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు అభినందనీయులని స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.విభిన్న మాతృలకులకు చెందిన విద్యార్థల పట్ల గురుతర బాధ్యత ప్రజాపాలనలో మరింత పెరిగిందవి ఆయన చెప్పాడు.గురువారం మండల విద్యాధికారి కె.శంకర్ రాథోడ్ అధ్యక్షతన మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గానగర్ లోని శ్రీదుర్గ కన్వెన్షన్ లో నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాదుకూ...తన బాల్యంలో పాఠశాలకు వెళ్లి చదవకపోతే టీచర్లు కొట్టేది,బడికి పోకపోతే అమ్మ తిట్టేది అంటూ చలోక్తిగా చెప్పి అందరిని ఆకర్షించారు.ఏమైన ఉపాద్యాయుల ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాల్సిందేనని ఆయన అన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల పాఠశాలలో విద్యార్థుల భవితనే పరమావధిగా ఉపాద్యాయులు అందిస్తున్న సేవలు వెలకట్ట లేనివని గుర్తు చేశారు.విద్యార్థులకు సన్న బియ్యం భోజనం అందించడంతో పాటు ప్రభుత్వం కావలసిన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేసిందన్నాడు.చిన్న,చిన్న గదులలో ఉండే పద్మశాలిపురం,గణేష్ నగర్,మైలార్ దేవ్ పల్లి, శివరాంపల్లి తదితర ప్రభుత్వ పాఠశాలు తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఊహించని విధంగా విశాల తరగతి గదులతో అభివృద్ధి చేయడం జరిగింటన్నాడు.ప్రైవేట్ పాఠశాలలోకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందిస్తుండడం సంతోషకరంగా ఉందన్నాడు. ఉపాద్యాయులు అంటే తనకు ఎంతో గౌరవమని,ప్రతి ఒక్కరూ చదువు చెప్పే గురువుల ఆశీర్వాదం పొందాలని చెప్పారు.అంతకు ముందు రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్ మాట్లాడుతూ...మండలంలో 89 వేల మంది విద్యార్యలకు ఈ ఏడాది విద్యాబుశక్తులు చెబుతున్నానున్నారు.మండల పరిధిలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహసలు కూడా ప్రభుత్వ నిబంధనలు అమసరించి విద్యావ్యాప్తికి చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పాడు.750 మంది ఉపాధ్యాయులు ఉండగా వారిలో 35 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు.వారితో పాటు మిగతావారు కూడా నిష్ణాతులైన ఉపాధ్యాయు లేనని గుర్తు చేశారు.తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విద్యాభివృద్ధి పట్ల చూపే ప్రత్యేక శ్రద్ధ తన సర్వీసులో మరి ఎక్కడ చూడలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాద్యాయ సంఘం అధ్యక్షుడు కె.హనుమంతరావు,రంగారెడ్డి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, గెజిటెడ్ హెడ్ మాస్టర్లు సుగుణ బుక్య శ్రీనునాయక్. ఝాన్సీ శ్రీలత,చంద్రశేఖర్ రెడ్డి,హెడ్ మాస్టర్ రవి కుమార్ వివిధ ఉపాద్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు సుదర్మన్,కె.వెంకటయ్య,మహేశ్వర్, వెంకటప్ప,ఎం.బాల క్రిష్ట,రహమాన్,మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రతినిధులు ప్రభాకరాచారి,శ్రావణ్ కుమార్,ఎస్ఆర్. రజనీకాంత్,మల్లెల శ్రీనివాస్ రెడ్డి,బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లకుంట ఒడ్డున రజకులకు ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల భూమి పూర్తిగా రజకుల ప్రయోజనాల కోసమే ఉపయోగిస్తా









**ఆదర్శంగా,ఆధునికంగా అత్తాపూర్ ధోబి ఘాట్ రజకులకు ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేస్తాం..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**
**చాకలి ఐలమ్మ అందరికీ స్ఫూర్తి..**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** అత్తాపూర్ తాళ్లకుంట వద్ద ఉన్న ధోబి ఘాటును ఆధునిక హంగులతో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రకటించారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శ్రీరామ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మితమైన రజక భవన్,ను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్,లతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కొండమీది నర్సింగ్ రావు అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...తాళ్లకుంట ఒడ్డున రజకులకు ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల భూమి పూర్తిగా రజకుల ప్రయోజనాల కోసమే ఉపయోగించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.కుంట పోను మిగిలిన రెండు ఎకరాల స్థలంలో రజకులంలో నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి కల్పించడానికి ఆధునిక తరహా సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. సామాజికంగా ఆర్థికంగా అణగారిన రజకులు ఒకవైపు ప్రభుత్వ సహాయం పొందుతూనే మరోవైపు ఆధునిక పోకడలను అందిపుచ్చుకొని నిరంతరం శ్రమిస్తూ ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం,దొరలు,నిజాం నవాబుల బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం తెగించి పోరాడిన చాకలి ఐలమ్మను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజకులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న రాజేందర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను ఆయన ప్రశంసించారు. అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ...వీరనారీమని చాకలి ఐలమ్మ జీవితం సమాజంలోని అన్ని వర్గాలకు ఆదర్శమని, మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ...ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,ఇతర నాయకులు అధికారుల సహకారంతో రూ.20 లక్షల వ్యయంతో రజక భవన్‌ను నిర్మించినట్టు వివరించారు.తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యేలకు నివేదించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు బి.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొండమీది హరినాథ్,శ్రీరామ వాషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ నాయకులు అశోక్,శంకర్,సుధాకర్,ఎర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,శంకర్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలను సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి,మోంద్రా కొమరయ్య పెంటారెడ్డి సాబాదా విజయ్,సుధాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి భాస్కర్ గౌడ్,తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## గజవాడ లింగమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



**రామాయంపేట,సెప్టెంబర్10(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు తల్లి గజవాడ లింగమ్మ(85)బుధవారం ఉదయం కన్నుమూశారు.ఆమె మృతవార్త తెలిసిన వెంటనే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రామాయంపేటకు చేరుకొని పూలమాలలు వేసి లింగమ్మకు నివాళులర్పించారు.అనంతరం గజవాడ నాగరాజును పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ పరామర్శించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,ఏఎంసీ చైర్మన్ బాదే చంద్రం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్,మల్లికార్జునగౌడ్,ఉమామహేశ్వర్,మాజీ సర్పంచ్ సుభాష్ నాయక్ శ్రీకాంత్ సాగర్,రాజేందర్ గుప్తా,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న ఆత్మీయ గురువుకు అరుదైన గౌరవం..




**మందమర్రి,సెప్టెంబర్10(సూర్యరేఖ)** మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై వెళుతున్న పినుమల్ల శ్రీనివాస్,ను విద్యార్థులతో,తోటి ఉపాధ్యాయులతో ఏర్పరుచుకున్న బంధానికి గుర్తుగా ఆయనను ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి దత్తు మూర్తి హాజరై మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆయన చేసిన సేవలను అభినందించారని,చేతికొచ్చే జీతంపై కాకుండా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడం పైనే ధ్యాస చూపారని అన్నారు.పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులను విద్యాబుద్ధులు నేర్పి క్రమశిక్షణ కలిగిన ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దారని ఆయన సేవలను కొనియాడారు.పాఠశాల నుండి బదిలీపై వెళ్లడం బాధాకరమైనప్పటికీ పదోన్నతిపై జైపూర్ జిల్లా పరిషత్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా వెళ్లడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రాపిల్ రెడ్డి,ఉపాధ్యాయులు నరేందర్, రాజన్న,శ్రీనివాస్,సరూప్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ సంకె శ్రీనివాస్,మనబడి చైర్మన్ సుమలత, మాసు సంతోష్ కుమార్,గడ్డం శ్రీనివాస్,బొలిశెట్టి జనార్ధన్, నాగరాజు,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన సభ్యులు





**రాజేంద్రనగర్,సెప్టెంబర్10(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ అన్నారు.బుధవారం లక్ష్మీనివాస్ జన్మది నాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజేంద్రనగర్‌లో చెట్లునాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని,చెట్ల నాటడం భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ ఇచ్చే గొప్ప బహుమానమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేయడం కాకుండా కనీసం ఒక చెట్టును నాటాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు. పచ్చదనమే ప్రాణాధారం అని చెబుతూ,ఇలాంటి మంచి కార్యక్ర మాలు మరింతగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట్ రమేష్ గౌడ్,మీసాల వంశీ,స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్,రేవంత్ గౌడ్,కడ్తాల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్,రాష్ట్ర కార్య వర్గ సభ్యులు,రాష్ట్ర కమిటీ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.




## ‘టూమచ్’ విత్ కాజోల్ ట్వింకిల్.. ఓటీటీ ప్రేక్షకుల కోసం బాలీవుడ్ నుంచి సరికొత్త టాక్ షో


బాలీవుడ్ అగ్ర తారలు కాజోల్, ట్వింకిల్ ఖన్నా ఓటీటీలోకి అడుగుపెట్టబోతున్నారు. వీరిద్దరూ కలిసి ప్రైమ్ వీడియోలో ఒక కొత్త టాక్ షోకు హోస్ట్‌లుగా వ్యవహరించబోతున్నారు. “టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్” పేరుతో రానున్న ఈ టాక్ షో కాఫీ విత్ కరణ్, బాలకృష్ణ అన్‌స్టాపబుల్ టాక్ షో లాగానే భారతదేశంలోని ప్రముఖ సెలబ్రిటీలతో ఇంటర్వ్యూలు చేయనుంది. మరోవైపు ఈ షోకి షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, అజయ్ దేవగన్, అక్షయ్ కుమార్ వంటి స్టార్స్ అతిథులుగా రానున్నారని సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ టాక్ షో రాబోతుండగా.. తాజాగా ఈ షో స్ట్రీమింగ్ తేదీని ప్రైమ్ ప్రకటించింది. ఈ షోని సెప్టెంబర్ 25 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించింది.



## క్యూరియాసిటీ పెంచుతున్న ‘తెలుసు కదా’

టాలీవుడ్ యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ఇటీవల ‘జాక్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఈ మూవీ బాక్సాఫీసు వద్ద హిట్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ హిట్ ఫ్లాప్ అని ఆలోచించకుండా సిద్దు జొన్నలగడ్డ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు. ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘తెలుసు కదా’. వైవా హర్ష కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన సాంగ్స్, పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అక్టోబర్ 17న థియేటర్స్‌లోకి రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు మూవీ మేకర్స్. తాజాగా, ‘తెలుసు కదా’ చిత్రబృందం ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఈ సినిమా టీజర్ సెప్టెంబర్ 11న ఉదయం 11:11 గంటలకు విడుదల కాబోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సిద్దు జొన్నలగడ్డ దూరంగా ఉండగా.. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి ముగ్గురు బాల్కనీలో నిల్చొని సరదాగా మాట్లాడుకుంటున్న పోస్టర్ షేర్ చేసి క్యూరియాసిటీ పెంచారు. ఈ పోస్ట్‌కు “ప్రేమించడానికి జీవితం నీకు రెండు ఆప్షన్లు ఇస్తుంది.. లవ్ యూ2” అనే క్యాప్షన్ జత చేశారు.

## మాయమై.. మళ్లీ ఇన్నాళ్లకు



ఒక పెద్ద హిట్ ఇచ్చిన దర్శకుడికి.. తర్వాత అవకాశాల విషయంలో అసలే ఇబ్బందీ ఉండదు. కానీ పెట్టుబడి మీద ఐదారు రెట్లు లాభం తెచ్చి పెట్టిన ‘డీజే టిల్లు’ సినిమాను డైరెక్ట్ చేసిన విమల్ కృష్ణ విషయంలో మాత్రం భిన్నంగా జరిగింది. ఆ సినిమా క్రెడిట్ మొత్తం హీరో కమ్ రైటర్ సిద్ధు జొన్నలగడ్డ ఖాతాలోకి వెళ్లిపోవడంతో విమల్ కెరీర్ ముందుకు సాగలేదు. ‘డీజే టిల్లు’ సీక్వెల్ తీయాలనుకున్నపుడు విమల్ పక్కకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలోకి మల్లిక్ రామ్ వచ్చాడు. ‘టిల్లు స్క్వేర్’ను ఎందుకు డైరెక్ట్ చేయట్లేదంటే తనకు వేరే కమిట్మెంట్లు ఉన్నట్లు చెప్పాడు విమల్. కానీ ‘డీజే టిల్లు’ వచ్చిన మూడేళ్ల వరకు విమల్ మరో సినిమా మొదలుపెట్టలేకపోయాడు. ఐతే ఎట్టకేలకు అతను కొత్త సినిమాను ప్రారంభించాడు. చిన్న చిన్న పాత్రలతో మొదలుపెట్టి లీడ్ రోల్‌లో నటించిన ‘సివరపల్లి’ వెబ్ సిరీస్‌తో మంచి పేరు సంపాదించిన రాగ్ మయుర్.. విమల్ కృష్ణ కొత్త సినిమాలో హీరోగా చేస్తున్నాడు. ఇటీవల ‘పరదా’ సినిమాలో అనుపమ పరమేశ్వరన్‌కు జోడీగా నటించిన రాగ్ మయూర్‌ను విమల్ ఒక ఫీచర్ ఫిలింలో ఫుల్ లెంగ్త్ హీరోగా పెట్టి సినిమా తీస్తున్నాడు. అల్లరి నరేష్‌తో ‘ఆ ఒక్కటి అడక్కు’ సినిమా తీసిన చిలక ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. థ్రిల్లర్ చిత్రాలతో మంచి పేరు సంపాదించిన శ్రీ చరణ్ పాకాల ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.




## శివ కార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ ఇటీవల ‘మదరాసి’ మూవీతో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్లు రాబడుతూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శివకార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. “తమిళ సినిమాలు ఆ నంబర్‌కి చేరువలోకి ఉన్నాయని నేను అనుకుంటున్నాను. మరికొన్నేళ్లలో రూ. 1000 కోట్లు కలెక్షన్లు సాధిస్తాయని నమ్ముతున్నాను. చాలా తమిళ చిత్రాలు ఈ మార్క్‌ని అందుకోలేకపోతున్నాయి. స్టోరీలో నాణ్యత లేకపోవడమో లేదా పాన్ ఇండియా సబ్జెక్ట్ కాకపోవడం వల్లనో దీనికి కారణం అనిపిస్తుంది. మూవీ క్వాలిటీ సంగతి పక్కనపెడితే టికెట్ రేట్లు కూడా తమిళనాడులో చాలా తక్కువగా ఉంటాయి. బెంగళూరు ముంబైలో ఉన్నట్లు ఇక్కడ ఉంటే ‘జైలర్’కు 800-1000కోట్లు వచ్చి ఉండేవి. అలా అని టికెట్ట్ రేట్లు పెంచమని నా ఉద్దేశం కాదు. మా సినిమాలు ఉత్తరాది ప్రేక్షకుల మనసులు గెలుచుకోవాల్సిన అవసరముందని నా అభిప్రాయం” అని చెప్పుకొచ్చాడు. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. శివకార్తికేయన్‌కు కొందరు సపోర్ట్ చేస్తుంటే మరికొందరు నెగెటివ్‌గా రియాక్ట్ అవుతున్నారు. ఇండరెక్ట్‌గా తెలుగు ఇండస్ట్రీ గురించే మాట్లాడాడని అంటున్నారు.



## క్రిష్-4కు లైన్ క్లియర్.. కానీ

బాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన హృతిక్ రోషన్‌ను త్వరలోనే కొత్త అవతారంలో చూడబోతున్నాం. పాతికేళ్ల కెరీర్లో హీరోగానే కనిపించిన అతను.. తొలిసారిగా దర్శకుడి అవతారం ఎత్తబోతున్నాడు. తాను హీరోగా, తన తండ్రి దర్శక నిర్మాతగా వచ్చిన బ్లాక్ బస్టర్ ‘క్రిష్’ ఫ్రాంఛైజీలో భాగంగా నాలుగో చిత్రాన్ని స్వయంగా హృతికే డైరెక్ట్ చేయబోతున్నాడు. ఈ ఫ్రాంఛైజీలో తొలి మూడు చిత్రాలు కోయీ మిల్‌గయా, క్రిష్, క్రిష్-3 ఒకదాన్ని మించి ఒకటి హిట్టయ్యాయి. వీటిని డైరెక్ట్ చేసిన రాకేష్ రోషన్ చాలా ఏళ్ల కిందటే క్రిష్-4కు స్క్రిప్ట్ రెడీ చేశాడు. కానీ ఒకవైపు బడ్జెట్ సమస్యలు, మరోవైపు రాకేష్ రోషన్ ఆరోగ్య సమస్యలు ఈ సినిమాకు అడ్డంకిగా మారాయి. క్యాన్సర్ నుంచి కోలుకున్నాక కూడా ఈ సినిమాను పట్టాలెక్కించడానికి చాలా ప్రయత్నించాడు రాకేష్. కానీ ఆయన వల్ల కాలేదు. హృతిక్ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టాల్సి రావడంతో నిధులు సమకూరలేదు. బడ్జెట్ తగ్గిస్తే సినిమా చెడిపోతుందని రాకేష్ రాజీ పడలేదు. ఈలోపు ఆయనకు వయసు పెరిగి, ఓపిక తగ్గిపోయింది. దీంతో తాను ఆ సినిమాను డైరెక్ట్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు. హృతిక్‌కే బాధ్యతలు అప్పగించేశాడు.




## పొలిటికల్ థ్రిల్లర్ స్టోరీతో ‘భద్రకాళి’.. ట్రైలర్ రిలీజ్

తమిళ సంగీత దర్శకుడు కమ్ హీరో విజయ్ ఆంటోని వరసపెట్టి సినిమాలు తీస్తూనే ఉంటాడు. ఈ ఏడాది ఇప్పటికే ‘మార్గన్’ అనే మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌తో వచ్చాడు. ఇప్పుడు పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జానర్?లో ఓ మూవీ చేశాడు. అదే ‘భద్రకాళి’. లెక్క ప్రకారం సెప్టెంబరు 5నే థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ 19వ తేదీకి వాయిదా పడింది. తెలుగు, తమిళంలో ఒకేసారి రిలీజ్ కానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ సాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తుంటే థ్రిల్లింగ్, పొలిటికల్ అంశాలు కనిపిస్తున్నాయి. సమాజంలోని దుష్టశక్తుల ఆటకట్టించే శక్తివంతమైన వ్యక్తిగా విజయ్ ఆంటోని పాత?( ఉండనుందని అర్థమవుతోంది. ఈవారం ‘మిరాయ్’, ‘కిష్కంధపురి’ లాంటి తెలుగు చిత్రాలు థియేటర్లలోకి రానున్నాయి. వచ్చే వారం రాబోతున్న ‘భద్రకాళి’కి పెద్దగా పోటీ లేదు. మరి ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి?

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,